ప్రజాశక్తి

బుధవారం 27 ఆగస్టు 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

బుడమేరుపై ఇక తాడోపేడో

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎపి రైతు సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు వై.కేశవరావు

- ముంపు బాధితుల ఐక్యవేదిక రౌండ్‌టేబుల్ నిర్ణయం
- వెంటనే శాశ్వత చర్యలకు డిమాండ్
- రూ.10 వేల కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి

బుడమేరు సమస్యలపై ఐక్య పోరాటానికి ప్రజలు సన్నద్ధమయ్యారు. ఏడాది క్రితం ప్రజలకు పీడకలను మిగిల్చిన బుడమేరు వరద ముంపు నివారణలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని ఆగ్రహించారు. ఈ నేపథ్యంలో నగర ప్రజలను బుడమేర వరద ముంపు బారి నుంచి శాశ్వతంగా కాపాడుకునేందుకు రాజకీయాలకు అతీతంగా ఉమ్మడి ఉద్యమించాలని ప్రజలు నిర్ణయించుకున్నారు. అజిత్‌సింగ్‌నగర్ షాదీఖానా ఫంక్షన్ హాలులో బుడమేరు ముంపు బాధితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. టాక్స్‌పేయర్స్ అసోసియేషన్ నగర కార్యదర్శి ఎంవి.ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు ప్రజా, పౌరసంక్షేమ సంఘాల నేతలు, వివిధ కాలనీల వాసులు, అపార్టుమెంట్స్ అసోసియేషన్లు, ప్రింటింగ్ ప్రెస్‌ల అసోసియేషన్లు, చిన్న పరిశ్రమల అసోసియేషన్లు, చేతివృత్తులు, షాపుల యజమానులు పాల్గొని శాశ్వత చర్యలకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 10 వేల కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వెలగలేరు రెగ్యులేటర్‌కు ఎగువన రిజర్వాయర్లు నిర్మించాలని, బుడమేరు డైవర్షన్ ఛానల్ సామర్థ్యం పెంచి కనీసం 35 వేల క్యూసెక్కుల నీరు కృష్ణానదిలో కలిసేవిధంగా చూడాలని డిమాండ్ చేశారు. నీరు ఎప్పటికప్పుడు వెళ్లిపోయేలా మరో అదనపు కాల్వ నిర్మించాలని, బుడమేరు నీటి ప్రవాహ సామర్థ్యం పెంచాలని, రెండు వైపులా రిటైనింగ్ వాల్ నిర్మించాలని, దానిలో పూడిక తీయించి రివెటింగ్ చేయించాలని కోరారు. దిగువన ఎనికేపాడు నుంచి కొల్లేరు వరకు నీటి ప్రవాహ సామర్థ్యం పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం కోరిన విధంగా కేంద్రం రూ.6,880 కోట్ల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈనెల 30న డాబాకొట్లు సెంటర్లో సిపిఎం నిర్వహించే నిరసనను విజయవంతం చేయాలని, సెప్టెంబర్ 1న కలెక్టరేట్లో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ముంపు బాధితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆయా అసోసియేషన్ల తరుపున వినతిపత్రాలు అందజేయాలని నిర్ణయించారు.

(పూర్తి వివరాలు మెయిన్, టాబ్లాయిడ్ 8వ పేజీల్లో)

బ్లాక్‌లో యూరియా

భారీగా కృత్రిమ కొరత, అక్రమ నిల్వలు

తిరువూరు ప్రాంతంలో యూరియా

ప్రజాశక్తి - తిరువూరు, ఎ.కొండూరు, జి.కొండూరు : ఓ పక్క యూరియా అందక తమ పంటలను ఎలా కాపాడుకోవాలో అని దాతలు ఆందోళన చెందుతుంటే, మరోపక్క ఎపి సరిహద్దులోని ఎరువుల వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. మరోవైపు అధికారులు, కొందరు టిడిపి నేతలు యూరియాను అక్రమంగా నిల్వ చేసి అధిక ధరలకు విక్రమించుకుంటున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ప్రాంతంలో కొందరు వ్యాపారులు యూరియాను బ్లాక్ చేసి తెలంగాణా సరిహద్దు గ్రామాల్లో బ్లాక్‌లో కట్ట రూ.400 నుండి రూ.500లకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు తెలిసింది. అలాగే ఎ.కొండూరు మండలంలో ఓ అధికారి మార్క్‌ఫెడ్ సరఫరా చేసిన 14.9 టన్నుల యూరియాను ప్రైవేటు వ్యాపారులకు విక్రయించి సొమ్ము

(మిగతా 2లో)

చెవుటూరులో అక్రమంగా నిల్వ ఉంచిన యూరియా

చల్లపల్లిలో ముస్లిముల చేతుల మీదుగా వినాయక మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న డిఎస్‌పి విద్యాశ్రీ

వెల్లివిరిసిన మత సామరస్యం

400 మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేసిన ముస్లిములు

ప్రజాశక్తి-చల్లపల్లి : వినాయక చవితి సందర్భంగా ముస్లిం మత పెద్దలు మట్టి వినాయకుని ప్రతిమలు పంపిణీ చేశారు. కృష్ణాజిల్లా చల్లపల్లిలోని ఎటిఎం సెంటర్ వద్ద అవనిగడ్డ డిఎస్‌పి తాళ్లూరు విద్యాశ్రీ మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. చల్లపల్లి సిఐ కె.ఈశ్వరరావు పర్యవేక్షణలో ఎస్‌ఐ పిఎస్‌వి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ముస్లిం పెద్దల సహకారంతో 400 మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి విద్యాశ్రీ మాట్లాడుతూ ఇది మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు. ఇటువంటి సాంప్రదాయాన్ని మున్ముందు కూడా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి పెద్ద మసీదు కమిటీ అధ్యక్షుడు నసీం ఘోరీ, సెక్రటరీ అబ్దుల్ అహ్మద్ జానీ, మహమ్మద్ కరీముల్లా, ఆటోనగర్ యూనియన్ అధ్యక్షులు అన్వర్ బాసు, గయాస్, రఫీ, సమీర్ పాల్గొన్నారు.

విజయవాడ విద్యాధరపురం లేబర్ కాలనీ గ్రౌండ్లో డూండీ గణేష్ సేవా సమితి ఏర్పాటు చేసిన 72 అడుగుల శ్రీ కార్యసిద్ధి మహాశక్తి గణపతి విగ్రహం

ఉప్పులేటి నేతాజీ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఎన్‌జిఒ అసోసియేషన్ మాజీ నాయకులు, రచయిత ఉప్పులేటి నేతాజీ జన్మదిన వేడుకలు మంగళవారం నగరంలోని లయోలా కళాశాల సమీపంలో ఘనంగా జరిగాయి. ఆయన 80 జన్మదినం సందర్భంగా పలువురు నేతలు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.

CHANGE OF NAME

I, **MANJULA DEVI** (old name), residing at D.No.11-6-48, Abdul Hafas Street, Near Geetha Mandir, One Town, Vijayawada, NTR District, Andhra Pradesh-520001. My Name has been changed to **MANJU KANKARIYA JAIN** (New name). Here after my name is known as **MANJU KANKARIYA JAIN.**

బ్లాక్‌లో యూరియా

(మొదటి పేజీ తరువాయి)

చేసుకున్నట్లు తెలిసింది. అలాగే జి.కొండూరు మండలం చెవుటూరులో ఓ టిడిపి నేత యూరియా, ఎరువుల బస్తాలు అక్రమంగా నిల్వ చేసినట్లు సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు కలకలం రేపుతున్నాయి.

తిరువూరు ప్రాంతంలో యూరియా పక్క రాష్ట్రానికి తరలిపోతున్నా సంబంధిత వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు సరైన రీతిలో చర్యలు తీసుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు మండలం రాజుగూడెం సొసైటీలో 125 టన్నులు, చింతలపాడు సొసైటీలో 140 టన్నులు, మునకుళ్ల సొసైటీలో 100 టన్నులు, ముష్టికంట్ల సొసైటీలో 60 టన్నులు, మల్లెల సొసైటీలో 60 టన్నులు, టేకులపల్లి సొసైటీలో 68 టన్నుల యూరియా ఇప్పటికీ రైతులకు విక్రయించినట్లు ఆయా సొసైటీల కార్యదర్శులు తెలిపారు. అయితే సొసైటీలకు వచ్చిన యూరియా అరకొర మాత్రమేనని రైతులు చెబుతున్నారు. వాస్తవంగా సొసైటీల్లో యూరియా బస్తా రూ.266లకు విక్రయించాల్సి ఉంది. అయితే ప్రభుత్వం సొసైటీలకు యూరియా సరిపడా సరఫరా చేయకపోవడంతో ఎరువుల దుకాణదారులు రైతుల అవసరాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. "మా వద్ద సరిపాడా యూరియా లేదు, 10 బస్తాలు మాత్రమే ఉన్నాయి, ఎంతో అవసరం అంటున్నావు కాబట్టి బస్తా రూ.400కు ఇస్తాను, ఇష్టమైతే తీసుకో, లేకపోతే లేదు' అని కొంతమంది వ్యాపారులు చెబుతున్నారని అక్కపాలెం గ్రామ పరిధిలో వరి పంట సాగుచేస్తున్న పలువురు రైతులు పేర్కొన్నారు. కొంతమంది ఎరువుల వ్యాపారులు రూ.290, రూ.300 తీసుకుంటున్నారని చెబుతున్నారు. తెలంగాణలో యూరియా కొరత మరింత ఎక్కువగా ఉండడంతో వ్యాపారులు సరిహద్దు తెలంగాణా గ్రామాల రైతులకు రూ.500 కు అమ్ముకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరకు అమ్ముకుంటున్నా అధికారులు నియంత్రించడంలేదని అన్నదాతలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పుడప్పుడు విజిలెన్స్ అధికారులు వచ్చి ఎరువుల షాపుల్లో తనిఖీలు నిర్వహించి ఎరువులను అధిక ధరలకు అమ్మిన డీలర్ల లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించినట్లు మీడియా ద్వారా చెబుతారు తప్ప ఆచరణలో మాత్రం అటువంటి పరిస్థితి కనిపించడంలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

14.9 టన్నుల యూరియా మాయం?

– గుట్టుచప్పుడు కాకుండా ప్రైవేట్ దుకాణాలకు తరలింపు !

ఓ పక్క రైతులు యూరియా కోసం అవస్థలు పడుతుంటే, మరోపక్క అది వ్యవసాయ అధికారుల ద్వారానే ప్రైవేటు షాపులకు తరలిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం చీమలపాడు రైతు సేవా కేంద్రానికి ఈనెల 10వ తేదీన 14.9 టన్నుల యూరియా మార్క్‌ఫెడ్ ద్వారా సరఫరా అయ్యింది. అయితే వ్యవసాయాధికారులు ఆ యూరియాను మండలంలోని పలు ప్రైవేటు ఎరువుల దుకాణాలకు తరలించినట్లు తెలిసింది. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చీమలపాడు, కృష్ణారావుపాలెం గ్రామాలకు సంబంధించి రైతు సేవా కేంద్రనికి వచ్చిన యూరియాను వ్యవసాయ శాఖ అధికారులు గుట్టుచప్పుడు కాకుండా దొడ్డిదారిన తరలించి సొమ్ము చేసుకున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం యూరియా బస్తా ధర సుమారు రూ.266 ఉండగా, ప్రైవేటు ఎరువుల దుకాణాలకు ఒక్కో బస్తాను రూ.300 ధర చొప్పున అధికారులు తరలించినట్లు సమాచారం. ప్రభుత్వం సరఫరా చేసిన యూరియా కట్టలను ప్రైవేటు దుకాణాల్లో రైతులకు రూ.400 నుండి రూ.480లకు విక్రయిస్తున్నారు. ఈవిషయమై మండల వ్యవసాయాధికారిని ప్రజాశక్తి వివరణ కోరగా రైతు సేవా కేంద్రాలకు యూరియా రాలేదని, త్వరలో వస్తుందని సమాధానం ఇచ్చారు. మార్క్‌ఫెడ్ అధికారులను సంప్రదించగా, ఈనెల 10న చీమలపాడు రైతు సేవా కేంద్రానికి 14.9 టన్నుల యూరియా సరఫరా చేశామని, ఈనెల 14వ తేదీ నాటికి దానిని విక్రయించినట్లు తెలిపారు. దీంతో వచ్చిన యూరియాను అధికారులు ప్రైవేటు దుకాణాలకు తరలించినట్లు స్పష్టమవుతోందని రైతులు చెబుతున్నారు. రైతులకు అందించాల్సిన యూరియాను అక్రమంగా ప్రైవేట్ దుకాణాలకు తరలించి సొమ్ము చేసుకున్న అధికారులపై తగిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఈ ప్రాంత రైతులు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు.

యూరియా అక్రమ నిల్వల కలకలం!

ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం ఆత్కూర్ గ్రామంలోని ఓ రేకుల షెడ్లో అక్రమంగా 35 యూరియా బస్తాలు, 13 డిపి బస్తాలు నిల్వ ఉంచడం కలకలం రేపాయి. చెవుటూరు గ్రామ పిఎసిఎస్ సొసైటీ ఛైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన టిడిపి నేత ఈ అక్రమ నిల్వకు కారణమని సోషల్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. యూరియా కృత్రిమ కొరత సృష్టించి బస్తాపై అదనపు ధరలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

పేరు మార్పు

సనకా భాగ్యలక్ష్మి W/o ఆళ్ళ సుబ్బారావు, రామచంద్రాపురం, అవనిగడ్డ మండలం, సనకా భాగ్యలక్ష్మిగా వున్న నా పేరు ఆళ్ళ సుబ్బారావుతో వివాహం అనంతరం ఆళ్ళ మణిగా మార్పు చేయడమైనది. అందువల్ల ఇక నుండి నా పేరు ఆళ్ళ మణి W/oసుబ్బారావుగా ఆధార్ కార్డులో కూడా ఆళ్ళ మణి గా నమోదు అయినందున ఇక నుండి నన్ను ఆళ్ళ మణి గా పిలవమని తెలియజేయుచున్నాను.

ఇట్లు
ఆళ్ళ మణి W/o సుబ్బారావు,
రామచంద్రాపురం, అవనిగడ్డ మండలం,
కృష్ణాజిల్లా. సెల్ : 94912 74791

ప్రకటన

నా క్లయింటు, తాడిగడప డొంక రోడ్డు, యనమలకుదురు వాస్తవ్యులు సంగా వెంకట్రామయ్య గారి కుమారుడు సంగా నరసింహారావు గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియ జేయునది ఏమనగా

నా క్లయింటు ది. 25-08-2025వ తేదీన కానూరు గ్రామంలోని తన బంధువుల ఇంటి నుండి యనమలకుదురు వస్తూ మార్గమధ్యలో కామయ్యతోపు సెంటరు వద్ద తన దస్తావేజులు ఫోటోస్టాటు తీయించుకొని ఇంటికి వెళ్ళి చూసుకొనగా తన యొక్క స్థిరాస్తి దస్తావేజులు అనగా గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, కాజ గ్రామంలోని డి.నెం.110 దాఖలా య.0.67 సెంట్ల స్థిరాస్తికి చెందిన ది.20-09-2008వ తేదీన పెదకాకాని సబ్-రిజిస్ట్రారు ఆఫీసులో దస్తావేజు నెం.4097/2008గా రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు, అందుకు సంబంధించి ది. 30-10-2008వ తేదీన పెద కాకాని సబ్-రిజిస్ట్రార్ ఆఫీసులో దస్తావేజు నెం: 4430/2008గా రిజిష్టరు కాబడిన చెల్లు రసీదు ఒరిజినల్స్ గైరు వీల్యా కాబడినవి అని చూసుకొని తిరిగి వెళ్ళి జిరాక్స్ షాపు నందు, చుట్టుప్రక్కల వెతికిననూ దొరకలేదు. కావున సదరు ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైననూ దొరికినచో క్రింది చిరునామాలో అంద చేయగలరు. అట్లు అందజేసిన వారికి తగు పారితోషకం ఇవ్వబడును. సదరు ఒరిజినల్ దస్తావేజులను ఎవరైనా దుర్వినియోగము చేసినచో అట్టి వ్యక్తులపై మా క్లయింటు చట్ట పరమయిన చర్యలు తీసుకొనెదరు.

ఇట్లు
చేకూరి శ్రీపతిరావు, అడ్వకేట్,
డో.నెం. 40-9-93/1, ప్లాట్.నెం.8,
సాయినగర్, బెంజిసర్కిల్ దగ్గర,
విజయవాడ-520008.
ఫోన్: 9246472302, 9848196203

భారీగా తగ్గిన వరద

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ప్రవాహం భారీగా తగ్గింది. కొన్ని రోజులుగా బ్యారేజీ వద్ద వరద ఉధతి కొనసాగిన సంగతి తెలిసిందే.సోమవారం 3 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగగా, మంగళవారం రాత్రి ఏడు గంటల సమయానికి పులిచింతల నుంచి 1,70,578 క్యూసెక్కుల వరద బ్యారేజి వద్దకు వచ్చి చేరుతోంది. దీంతో లక్షా 52 వేల 175 క్యూసెక్కుల నీటిని బ్యారేజీకి చెందిన 69 గేట్లను ఎత్తి సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. అలాగే కృష్ణా తూర్పు, పశ్చిమ ప్రధాన కాల్వలకు 18,403 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

In the Court of the Senior Civil Judge : Atmakur, SPSR Nellore District
I.A.No. 92 / 2025
O.S.No. 95 / 2019

Parimi Narasimha Rao - Petitioner / Plaintiff
Vs
1. Challa Malakondaiah
and 5 Others - Respondents / Defendants

Notice

To,
R4. Challa @ Duggi Kumari,
D/o **Ramanaiah,** R/o Sri Lakshmi Venkateswara Rest House, D.No. 14-3-3/3, Hanumanpet, Vijayawada-3.
R6. Challa Anil Kumar, S/o Late **Ramanaiah,** R/o Sri Lakshmi Venkateswara Rest House, D.No. 14-3-3/3, Hanumanpet, Vijayawada-3.

పై నెంబరున పిటిషనరు / వాది తేది: 26-06-2024న కోర్టు వారు O.S.No. 95 / 2019 అను దావాను డిస్మిస్ చేసినందున, సదరు దావాను రెస్టోర్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో ఆర్డర్ 9, రూల్ 9 ఆఫ్ సి.పి.సి ప్రకారం పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే22-09-2025ది**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఆర్.ఎన్.సునీత
పిటిషనరు / వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

NOTICE

IN THE COURT OF IV ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION), VIJAYAWADA
O.S.NO. 2148 OF 023

Between:
Jamath-E-Lababin regd, Society, rep by its Secretary, M. Kamal Basha, S/o. Adbul Gani, Dr.No. 39-5-7/4, Mosque Street, Labbipet, Vijayawada-520010. ... Plaintiff
And
Shaik Bakshu Ahmad and 7 ors ...Defendants

1. షేక్ అబ్దుల్ వాహబ్, తండ్రి: మౌలాలి, వయస్సు: 65 సంIIలు, ప్లాట్ నెం. ఎస్-2, సాయి విహార్ అపార్ట్‌మెంట్, మసీదు వీధి, లబ్బీపేట, విజయవాడ-520010.
2. షేక్ మక్బుల్ అహమద్, తండ్రి: సైదా సాహెబ్, వయస్సు: 45 సంIIలు, ప్లాట్ నెం. జి-4, సాయి విహార్ అపార్ట్‌మెంట్, మసీదు వీధి, లబ్బీపేట, విజయవాడ-520010.
3. షేక్ ఖనీత, తండ్రి: షేక్ మక్బుల్ అహమద్, వయస్సు: 42 సంII, డోర్.నెం. 39-2-15/1-4బి, కాట్రగడ్డ పిచ్చయ్య వీధి, లబ్బీపేట, విజయవాడ-520010.
4. మహమ్మద్ ఫారుక్ షేక్, తండ్రి: దీనావలి, వయస్సు: 52 సంII లబ్బీపేట మసీదు ఎదురుగా అరబిక్ మద్రసా, లబ్బాబిన్ క్లినిక్ ప్రక్కన, డో.నెం. 39-3-4, లబ్బీపేట, విజయవాడ.

పై నెంబరు దావాలో ప్రతివాదులు 2,4,7 మరియు 8 వార్ల హాజరు నిమిత్తమై ది. 19.09.2025వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున, పైన తెల్పిన ప్రతివాదులు వాయిదా తేది నాడు పై కోర్టు నందు ఉదయం గం.10.30 నిIIలకు మీరు స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని, హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెల్పుకొనవలసినది లేని యెడల మీకు పరోక్షంగా కోర్టువారు తీర్మానించగలరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

ఇట్లు
మొహమ్మద్ ఆరిఫ్, అడ్వకేట్
మాచవరం, విజయవాడ-04.
సెల్: 9848333233
వాయిదా తేది: 19.09.2025

NOTICE

IN THE COURT OF IV ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION), VIJAYAWADA
I.A.NO. 820 OF 2023
IN
O.S.NO. 2148 OF 023

Between: Jamath-E-Lababin regd, Society, rep by its Secretary, M. Kamal Basha, S/o. Adbul Gani, Dr.No. 39-5-7/4, Mosque Street, Labbipet, Vijayawada-520010. ... Petitioner/Plaintiff
And
Shaik Bakshu Ahmad and 7 ors ...Respondants/Defendants

1. షేక్ అబ్దుల్ వాహబ్, తండ్రి: మౌలాలి, వయస్సు: 65 సంIIలు, ప్లాట్ నెం. ఎస్-2, సాయి విహార్ అపార్ట్‌మెంట్, మసీదు వీధి, లబ్బీపేట, విజయవాడ-520010.
2. షేక్ మక్బుల్ అహమద్, తండ్రి: సైదా సాహెబ్, వయస్సు: 45 సంIIలు, ప్లాట్ నెం. జి-4, సాయి విహార్ అపార్ట్‌మెంట్, మసీదు వీధి, లబ్బీపేట, విజయవాడ-520010.
3. షేక్ ఖనీత, తండ్రి: షేక్ మక్బుల్ అహమద్, వయస్సు: 42 సంII, డోర్.నెం. 39-2-15/1-4బి, కాట్రగడ్డ పిచ్చయ్య వీధి, లబ్బీపేట, విజయవాడ-520010.
4. మహమ్మద్ ఫారుక్ షేక్, తండ్రి: దీనావలి, వయస్సు: 52 సంII లబ్బీపేట మసీదు ఎదురుగా అరబిక్ మద్రసా, లబ్బాబిన్ క్లినిక్ ప్రక్కన, డో.నెం. 39-3-4, లబ్బీపేట, విజయవాడ.

పై నెంబరు దావాలో ప్రతివాదులు 2,4,7 మరియు 8 వార్ల హాజరు నిమిత్తమై ది. 19.09.2025వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున, పైన తెల్పిన రెస్పాండెంట్లు వాయిదా తేది నాడు పై కోర్టు నందు ఉదయం గం.10.30 నిIIలకు మీరు స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని, హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెల్పుకొనవలసినది లేని యెడల మీకు పరోక్షంగా కోర్టువారు తీర్మానించగలరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

ఇట్లు
మొహమ్మద్ ఆరిఫ్, అడ్వకేట్
మాచవరం, విజయవాడ-04.
సెల్: 9848333233
వాయిదా తేది: 19.09.2025

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),
విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

డిమాండ్ నోటీసు

NOTICE UNDER SECTION 13(2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/కో ఆబ్లిగెంట్(లు) / హామీదారు(లు): అప్లికెంట్: 1. మెస్సర్స్ శ్రీ భాస్కర రైస్ ఇండస్ట్రీస్, సర్వే.నెం.382/2ఏ, డోర్ నెం. 5-45, శ్రీ లక్ష్మి ట్రాన్స్‌పోర్ట్ దగ్గర, విజయవాడ రోడ్, జగ్గయ్యపేట, కృష్ణాజిల్లా-521175, ఏపి. **2. శ్రీ కొత్తూరు వెంకన్న,** తండ్రి: శ్రీ రామయ్య, హెచ్.నెం. 4-104, శ్రీకొండ గ్రామం, మోతే మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508206. **3. శ్రీ హసనబాద రాజేష్,** తండ్రి: శ్రీ లక్ష్మీనరసయ్య, కేరాఫ్: డి. ప్రసాద్, బృందావన్ ప్లేస్కూల్ దగ్గర, కోదాడ, సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508206. **4. శ్రీ వెంపటి వెంకటేశ్వరరావు,** తండ్రి: శ్రీ కృష్ణ మూర్తి, డి.నెం. 1-44, వోయిలా సింగవరం గ్రామం, నడిగూడెం మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508206. **5. శ్రీ కాసం శ్రీనివాసు,** తండ్రి: శ్రీ సోమయ్య, డి.నెం. 1-12-9/6, నాగుబండి రామమూర్తి నగర్, గౌతం మోడల్ స్కూల్ ఎదురుగా, కోదాడ, సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508206. **హామీదారులు: 1. శ్రీమతి హసనబాద రమణేశ్వరి,** భర్త: శ్రీ హసనబాద రాజేష్, నయానగర్, కోదాడ, సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508206. **2. శ్రీమతి అంకతి సుశీలమ్మ,** భర్త: శ్రీ సైదయ్య, డోర్ నెం.2-38, కరక్కాయలగూడెం, హుజూర్‌నగర్ మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508204. **3. శ్రీ వెంపటి రంగారావు,** తండ్రి: కృష్ణమూర్తి, డి.నెం.12-12/2/3, శ్రీమన్నారాయణ కాలనీ, కోదాడ, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508206.

నేచర్ ఆఫ్ లిమిట్	బకాయి మొత్తం(రూ.)	వర్తించని వడ్డీ	బ్యాంక్‌కు అయిన ఖర్చు/ఛార్జీలు	బకాయి మొత్తం (రూ.)
OCC	Rs.6,53,42,457.72 Ps	Rs.4,76,30,901.61 Ps	Rs.5,24,329.52 Ps	Rs.11,34,97,688.85 Ps

గౌరవనీయులైన సర్/మేడమ్,

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13 (2) తో కలిపి సెక్షన్ 13(3) క్రింద **ది. 05-08-2025**వ తేదీన అధీకృత అధికారి మీకు చెందిన లోన్ ఖాతా/ల లోని బకాయిలను తిరిగి చెల్లించమని మీరు చివరిగా తెలిపిన చిరునామాకు నోటీసును అందిచలేకపోయాము. కాబట్టి చెప్పబడిన డిమాండ్ నోటీసులోని విషయాలను ఈ వార్తా పత్రికలో ప్రచురిస్తున్నాము. మీరు పొందిన క్రెడిట్ సౌకర్యాలు / ఋణ సౌకర్యాలను **ది. 09-03-2020**న నిరర్ధక ఆస్తి **(NPA)** గా పరిగణిస్తున్నాము. మీరు ఋణాన్ని పొందినప్పుడు ఋణపత్రాలను అమలు చేసి బ్యాంక్‌కు అనుకూలంగా భద్రతా ఆస్తిని సృష్టించారు. క్రెడిట్ సౌకర్యాలు మరియు సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు ఈ క్రింద విధంగా ఉన్నాయి. **ది. 30-06-2025** నాటికి బకాయి మొత్తం **రూ. 11,34,97,688.85/-** (అక్షరాలా పదకొండు కోట్ల ముప్పై నాలుగు లక్షల తొంభై ఏడు వేల ఆరు వందల ఎనభై ఎనిమిది రూపాయల ఎనభై ఐదు పైసలు మాత్రమే).

దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా:

ఆస్తి 1: పార్ట్-1: తెలంగాణ, సూర్యాపేట జిల్లా, కోదాడ మండలం, తమ్మరబండ పాలెం రెవెన్యూ గ్రామం, ఖమ్మం రోడ్, షిర్డీ సాయి నగర్, ఆర్.ఎస్. నెం. 394 & 395, డోర్ నెం. 5-1 లో 4840 చ.గ.లలో గల ఆర్.సి.సి రూఫ్డ్ వాణిజ్య భవనంలో గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తులు శ్రీ హసనబాద రాజేష్, తండ్రి: లక్ష్మి నరసయ్య మరియు శ్రీమతి హసనబాద రమణేశ్వరి, భర్త: శ్రీ హసనబాద రాజేష్ గార్లకు చెందినది. **హద్దులు: తూర్పు:** చేగొండి సాంబయ్య & సన్స్ ఆస్తి, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** విక్రేతలు డి.కోటిరెడ్డి & ఇతరులకు విక్రయించిన భూమి, **ఉత్తరం:** వాగు.
(రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 4765/2011, తేది: 15.06.2011 ప్రకారం)

పార్ట్-2: తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేట జిల్లా- 508206, కోదాడ మండలం, తమ్మరబండ పాలెం గ్రామం, ఖమ్మం రోడ్, షిర్డీ సాయి నగర్, సర్వే.నెం. 394 & 395, డోర్ నెం. 5-1 లో 2347.40 చ.గ.లలో గల వాణిజ్య మరియు నివాస ఖాళీ స్థలం శ్రీ హసనబాద రాజేష్, తండ్రి: లక్ష్మీ నరసయ్య మరియు శ్రీమతి హసనబాద రమణేశ్వరి, భర్త: శ్రీ హసనబాద రాజేష్ గార్లకు చెందినది. **హద్దులు: తూర్పు:** దేవరపల్లి కోటి రెడ్డి, **దక్షిణం:** కొత్తమాసు పుల్లయ్య, **పడమర:** కొత్తమాసు పుల్లయ్య, **ఉత్తరం:** వాగు.
(రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 4764/2011, తేది: 15.06.2011 ప్రకారం)

పార్ట్-3: తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేట జిల్లా- 508206, కోదాడ మండలం, తమ్మరబండ పాలెం గ్రామం, ఖమ్మం రోడ్, షిర్డీ సాయి నగర్, సర్వే.నెం. 396/ఈ, డోర్ నెం. 5-1లో 1236 చ.గ.లలో గల వాణిజ్య మరియు నివాస ఖాళీ స్థలం అంకతి సుశీలమ్మ, భర్త: సైదయ్య గార్లకు చెందినది. **హద్దులు తూర్పు:** చేగొండి వెంకటేశ్వర్లు గారి భూమి, **దక్షిణం:** గ్రామపంచాయతీ రోడ్డు, **పడమర:** కొత్తమాసు సోమయ్య & ఇతరుల ప్లాట్, **ఉత్తరం:** దేగబాబు విక్రయించిన ప్లాట్లు.
(రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 1699/2012, తేది: 03.03.2012 ప్రకారం)

ఆస్తి 2: తెలంగాణ, సూర్యాపేట జిల్లా-508206, కోదాడ, శ్రీమన్నారాయణ కాలనీ, సర్వే నెం. 1041, ప్లాట్ నెం. 83 & 84, బ్లాక్ నెం. 12, డోర్ నెం. 12-12/2/23లో 246 చదరపు గజాల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్, మొదటి మరియు రెండవ అంతస్తులతో ఉన్న నివాస భవనం యజమాని శ్రీ వెంపటి రంగారావు గారు మరియు **హద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 85లోని స్థలం - 66 అడుగులు, **దక్షిణం:** 24 అడుగుల గ్రామ పంచాయతీ రోడ్డు - 66 అడుగులు, **తూర్పు:** కొత్తమాసు పుల్లయ్య గారి స్థలం - 33.6 అడుగులు, **పడమర:** 20 అడుగుల గ్రామ పంచాయతీ రోడ్డు - 33.6 అడుగులు.
(రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 3770/2011, తేది: 05.05.2011 ప్రకారం)

పైన పేర్కొన్న ఆస్తిని మొదట హౌసింగ్ లోన్ నెం. 03293010060018 కోసం మీలోని 8వ వారిచే ఎం.ఓ.డి.టి నెం. 4147/2011, తేది. 24 మే 2011 ద్వారా తాకట్టు పెట్టబడింది. అదే సదుపాయం ఎం.ఓ.డి.టి నెం. 6166/2018, తేది 07/07/2018 ద్వారా పొడిగించబడింది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(2) ప్రకారం పైన పేర్కొన్న **ది. 30.06.2025** నాటికి **రూ. 11,34,97,688.85/-** (అక్షరాలా పదకొండు కోట్ల ముప్పై నాలుగు లక్షల తొంభై ఏడు వేల ఆరు వందల ఎనభై ఎనిమిది రూపాయల ఎనభై ఐదు పైసలు మాత్రమే). మొత్తాన్ని భవిష్యత్తు వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించవలసి ఉంటుంది. మీరు దానిని పాటించడంలో విఫలమైతే, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద ఉన్న అన్ని లేదా ఏవైనా హక్కులను వినియోగించుకోవడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ అయినటువంటి మేము అర్హులము. చట్టంలోని సెక్షన్ 13 (13) ప్రకారం, నోటీసు అందిన తేదీ నుండి మీరు పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు బ్యాంక్ ముందస్తు అనుమతి లేకుండా బదిలీ చేయకూడదు. సెక్యూర్డ్ ఆస్తులను అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను దయచేసి గమనించగలరు.

గమనిక: పైన పేర్కొన్న ఆస్తులకు సంబంధించి 06-05-2025 తేదీన జారీ చేసిన మునుపటి డిమాండ్ నోటీసు ఉపసంహరించబడిందని దయచేసి గమనించండి.

తేది : 05-08-2025 **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

థెరిస్సాకు నివాళులర్పిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

సహాయ ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: మదర్ థెరిస్సా స్ఫూర్తితో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు, గర్భిణీ స్త్రీలకు వృద్ధులకు 15 రూపాయలకే భోజనం కార్యక్రమాన్ని సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం బుట్టాయిపేట పల్లపోతు సర్వేశ్వరరావు అన్నదాన సత్రంలో మదర్ థెరిస్సా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా కొన్ని వేల మంది పేదలకు 15 రూపాయలకే భోజనం పెట్టి వారి ఆకలి తీర్చడం ఆదర్శనీయమన్నరు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ మాట్లాడుతూ మచిలీపట్నంలో అన్ని స్వచ్ఛంద సంస్థల కంటే సహాయ ఫౌండేషన్ విభిన్న సేవా కార్యక్రమాలతో ముందుంటుందని అన్నారు. సహాయ ఫౌండేషన్ లీగల్ అడ్వైజర్ లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా కృష్ణాజిల్లా కలెక్టర్‌చే ఉత్తమ సేవా సంస్థగా గుర్తింపు పొందిన సహాయ ఫౌండేషన్ రాబోయే రోజులలో రాష్ట్రస్థాయిలో గవర్నర్ చేత ప్రశంస అందుకోబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ఫౌండేషన్ కార్యవర్గ సభ్యుడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

రజకులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఎన్నికలకు ముందు రజకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి రజక వృత్తిదారుల సంఘం కృష్ణాజిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాటూరి నాగభూషణం మాట్లాడుతూ సామాజిక సేవ వృత్తిలో ఉన్న రజకులపై నేటికీ దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు, మహిళలపై అత్యాచారాలు హత్యలు కొనసాగడం దురదృష్టకరమన్నారు. శ్రమకు తగిన వేతనం అడగడం కూడా నేరంగా భావిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రజక కార్పొరేషన్‌కు వెయ్యి కోట్ల నిధులను కేటాయించాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజకునికి ఐదు వేల పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రజకులకు ఎస్సీ, ఎస్టీ తరహాలో సామాజికి రక్షణ చట్టం ఏర్పాటు చేయాలన్నారు. జీవో నెంబర్ 27 ప్రకారం ప్రభుత్వ శాఖల్లో ధోబి పోస్టులను రజక వృత్తిదారులతో భర్తీ చేయాలని, కాంట్రాక్టర్ పద్ధతిని రద్దు చేయాలని, తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా ఉచిత విద్యుత్ అందించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో సంఘ సభ్యులు ఎ.రజనీకాంత్ పాల్గొన్నారు.

నేడు వినాయక విగ్రహాలు పంపిణీ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

వినాయక చవితి పండుగను ప్రజలు పర్యావరణహితంగా జరుపుకోవాలని మచిలీపట్నం గోదావరి కృష్ణ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ మేనేజర్ ఆంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బ్రాంచ్ కార్యాలయం వద్ద ప్రజలకు మట్టి వినాయకుని విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 300 బంకమట్టితో తయారు చేసిన విగ్రహాలు పంపిణీకి సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. గోదావరి కృష్ణ కోపరేటివ్ సొసైటీ సంబంధించి చల్లపల్లి, అవనిగడ్డ శాఖల వద్ద కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

29 వరకు దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

నూతన బార్ పాలసీ 2025-28 సంబంధించి జనరల్ కేటగిరీలో ఈ నెల 29వ తేదీ శుక్రవారం సాయంత్రం ఆరు గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడునని జిల్లా ఎక్సైజ్ ఉప పర్యవేక్షణ అధికారి జి గంగాధరరావు తెలియజేశారు. గీత కులాలకు సంబంధించిన బార్లు లాటరీ తీసే సమయంలోనే 30వ తేదీ జనరల్ కేటగిరి బార్లకు కూడా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లాటరీ తీయడం జరుగుతుందని వివరించారు.

యూరియా పంపిణీ

ప్రజాశక్తి-మొవ్వ

మండలంలోని కూచిపూడి, పెదపూడిలలో గల నాలుగు ఎరువుల దుకాణాలలో మంగళవారం అధికారుల పర్యవేక్షణలో యూరియా విక్రయాలు నిర్వహించారు. మొవ్వ ఏడిఏ సూరపనేని శ్యామల పర్యవేక్షణలో మండల టాస్క్ ఫోర్స్ బృందం తాసిల్దార్ కె మస్తాన్, కూచిపూడి ఎస్సై కేఎన్ విశ్వనాథ్, మండల వ్యవసాయ అధికారి బి సురేష్ బాబు నాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు అందజేశారు. వీరికి ఆర్ఐ విజయ దుర్గ, విఏఏలు ఎం శ్రావణి, కవిత, హెచ్‌సి రాంబాబు సహకరించారు.

తరుణ్‌కుమార్ సేవలు ఆదర్శనీయం

కోత మిషన్‌ను ప్రారంభిస్తున్న రామకృష్ణ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని ఐదో డివిజన్లో జనసేన పార్టీ ఇంచార్జ్ త్రిపురారి తరుణ్‌కుమార్ ప్రాథమిక పాఠశాల స్లాబ్ రిపేరు, అంగన్వాడి కేంద్రానికి ఫ్యాన్లతో పాటు సచివాలయానికి గడ్డి కోత మిషన్ సమకూర్చారు. ఉమ్మడి కష్ణాజిల్లా డిసిఎంఎస్ చైర్మన్ మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకష్ణ చేతుల మీదుగా మంగళవారం అందించారు. తన సొంత నిధులు రూ.30 వేలు వెచ్చించిన తరుణ్ కుమార్ సేవలు ఆదర్శంగా తీసుకోవాలని రామకృష్ణ అభిలషించారు. ఈ కార్యక్రమంలో రామగాని రత్నరావు, గడ్డం రాజు, మహమ్మద్ సమీర్ పాల్గొన్నారు.

ఉద్యోగావకాశాల్లో మహిళలకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: దేశ విదేశాలలో సహజ సిద్ధమైన రంగులతో తయారవుతున్న కలంకారి ఉత్పత్తులకు మంచి ఆదరణ ఉందని, ఈ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కూడా ఉందని మనం కలంకారి సంస్థ చైర్మన్ నవీన్ కుమార్ పేర్కొన్నారు. పర్షియా నుండి దిగుమతి అయిన ఈ కళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మచిలీపట్నంలో పురుడు పోసుకుందన్నారు. ఆ తర్వాత పలు కారణాలవల్ల ఈ కళ అంతరించిపోయే దశలో కృష్ణాజిల్లా పోలవరం గ్రామంలో కలంకారి ఊపందుకోగా, పెడనలోని కళాకారులు జీవనోపాధిగా మలుచుకొని తయారు చేస్తున్న కలంకారి ఉత్పత్తులపై దేశంతో పాటు అంతర్జాతీయ ఖ్యాతిగాంచాయన్నారు. మూడు వేల రూపాయలతో మొదలుపెట్టిన కలంకారి వ్యాపారం ఈరోజు వందలాది మందికి ఉపాధి కల్పించే దశకు చేరుకున్నామన్నారు. తమ సంస్థలో మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మనవ్ కలంకారి యాజమాని నవీన్ కుమార్ తెలిపారు.

మహిళలకు సత్కారం

ప్రజాశక్తి-పమిడిముక్కల: కూటమి ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. మంగళవారం మండలంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో మహిళలను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం ద్వారా విద్యార్థుల చదువుకు కావలసిన ఆర్థిక భరోసా కల్పించామన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు మైనేని ఇందిరా, రాజులపాటి శ్రీనివాసరావు, నాదెండ్ల సుబ్రహ్మణ్యం, గంటా సురేష్, సర్పంచ్ ముళ్ళపూడి సునీత, గురుమూర్తి పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం): స్మార్ట్ రేషన్ కార్డులను బాపులపాడు గ్రామంలోని రేషన్ షాపు నెంబర్ 8 వద్ద మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం రేషన్ డీలర్ ధారవతు హరికృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. టీడీపీ నాయకులు పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు దాయాల రాజేశ్వరరావు, గ్రామ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాస్, నాయకులు వీరమాచినేని సత్యప్రసాద్, దుట్టా శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు. **మోపిదేవి:** పెదప్రోలు గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. పిఎసిఎస్ చైర్పర్సన్ నాదెళ్ల బుజ్జి, పంచాయతీ ఈవో రామ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మంత్రి, కలెక్టర్ వినాయకచవితి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): వినాయక చవితి సందర్భంగా జిల్లా ప్రజలందరికీ రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. విఘ్ననాథుని ఆశీస్సులు జిల్లా ప్రజలందరిపై ఉండాలని, ఆయురారోగ్య సుఖశాంతులతో ప్రజలంతా వర్ధిల్లాలని, జిల్లా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: వినాయక చవితి పండుగ సందర్భంగా పర్యావరణహితమైన మట్టి గణనాథులను పూజించాలని విద్యార్థులను చైతన్య పరుస్తూ పోటీలు నిర్వహించినట్లు ఇ.కె బాలభాను విద్యాలయం ప్రిన్సిపల్ సిహెచ్ఎస్ఎన్ రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మట్టితో చేసే వినాయకుని ప్రతిమ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మూడో తరగతి పిల్లల నుండి పదో తరగతి పిల్లల వరకు పాల్గొన్నారు. సుమారు 400 మంది పిల్లలు మట్టితో వినాయకుడిని తయారు చేశారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు అందరూ మట్టితో వినాయకుని చేద్దాం ప్రకృతిని కాపాడుదాం అంటూ ప్రతిజ్ఞ చేశారు.

మార్కెట్లలో చవితి సందడి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మార్కెట్లలో వినాయకచవితి సందడి నెలకొంది. గుడ్లవల్లేరు బస్టాండ్ సెంటర్ మంగళవారం సాయంత్రం జనంతో కిటకిటలాడింది. చవితి పూజకు కావాల్సిన పత్రి, పూలు, పండ్లు కొనుగోలు చేసేందుకు తరలివచ్చారు. మట్టి వినాయక విగ్రహాల్ని కొనుగోలు చేసేందుకే ఆసక్తి చూపారు. **మచిలీపట్నం అర్బన్:** వినాయక చవితి అవసరమైన వివిధ రకాల ఫల పుష్పాలు, పత్రి కొనుగోలు చేసేందుకు మంగళవారం ప్రజలు మచిలీపట్నం కోనేరు సెంటర్కు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నగరంలో నాలుగు రోడ్ల కూడలి ప్రదేశాలన్నీ మట్టి వినాయకుని తయారుచేసే శ్రామికులతో కళకళలాడుతూ కనిపించాయి. లక్ష్మీ టాకీస్ సెంటర్, పరాస్ పేట సెంటర్, నాయుడు బడ్డీ సెంటర్లో పూజా సామాగ్రి కొనుగోలుదారులు అమ్మకందారులతో సందడిగా కనిపించింది.

మదర్ థెరిస్సా జయంతి

ప్రజాశక్తి-చల్లపల్లి: మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా గురువారం స్థానిక మదర్ థెరీస్సా స్కూల్ ఆధ్వర్యంలో చల్లపల్లిలోని భవిత సెంటర్ విద్యార్థులకు లంచ్ బాక్సులు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరీసా స్కూల్ కరెస్పాండెంట్ ఆంద్రూ గోమ్స్, ప్రిన్సిపాల్ ప్రశాంతి గోమ్స్ పాల్గొన్నారు. **గన్నవరం:** మదర్ థెరిస్సా జీవితం ప్రపంచ మానవాళికి ఒక ప్రేరణ కావాలని ముస్తాబాద్ నవభారత్ హైస్కూల్ ప్రిన్సిపల్ షేక్ ఇమామ్ అన్నారు. మంగళవారం పాఠశాలలో మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **కోడూరు:** టిఎస్ఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో కోడూరు శివారు స్వతంత్రపురం ప్రభుత్వ వైద్యశాల వద్ద మదర్ తెరిసా చిత్రపటానికి టిఎస్ఆర్ గ్రూపు సభ్యులు, వైద్య సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని రాణి సంయుక్త, టిఎస్ఆర్ గ్రూపు సభ్యులు వేముల వేలాద్రి, కొండవీటి సురేష్, బత్తుల శ్రీహరి, కాగితాల సుదర్శన్, బండారు రవీంద్రబాబు పాల్గొన్నారు. **పామర్రు:** స్థానిక కోటిరెడ్డిపేటలోని విజన్ లైఫ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో పిటిపిఎఫ్ అధ్యక్షులు రెవ. సాల్మన్, కొల్లా బత్తుల, కె.శామ్యూల్, టి.షాలేం రాజు తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ :** మదర్‌థెరిస్సా 116వ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక 15,16వ వార్డుల్లోని గుడ్‌మెన్‌పేటలో మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లవ్ అండ్ కంపాక్షన్ మినిస్ట్రీస్, వేశపోగు జాకోబ్ మెమోరియల్ చర్చ్ వ్యవస్థాపకులు పాస్టర్ వేశపోగు విజయబాబు, బిషప్ జడ జానన్న, కొదమల ఎలైజా, మన్నేపల్లి పౌల్‌రాజా, వేశపోగు ఇమ్మానుయేల్ యార్లగడ్డ సుధారాణి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో...

కోడూరులో...

మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

వినాయక చవితి పండుగని పురస్కరించుకొని ఏలూరు రోడ్డులోని ఆంజనేయస్వామి గుడి వద్ద శ్రీ విఘ్నేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం పెద్ద ఎత్తున మట్టి వినాయకుని విగ్రహాలు పంపిణీ చేశారు. వాతావరణ కాలుష్యం లేకుండా, భక్తి శ్రద్ధలతో, వినాయక పూజ మహోత్సవాలు చేసుకునేందుకు ముందుగా మట్టి వినాయకుని విగ్రహాలను రాజా ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ విఘ్నేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మట్టి వినాయకుని విగ్రహాలను భక్తులకు క్రమం తప్పకుండా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ విఘ్నేశ్వర సేవాసమితి సభ్యులు చలపతి శర్మ తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడసిటీ

దసరా ఉత్సవాలు సమీపిస్తున్న వేళ దుర్గగుడి కార్యనిర్వహణాధికారి శీనా నాయక్ మంగళవారం ఘాట్‌రోడ్డులోని బైక్, కార్ పార్కింగ్ ప్రాంతాలను తనిఖీ చేశారు. యాత్రికులకు అసౌకర్యం కలగకుండా వాహనాలను క్యూలో ఉంచాలని, భద్రతా సిబ్బందిని ఆదేశించారు. వాహన పార్కింగ్ వద్ద అడ్డుగా ఉన్న మెటీరియల్ ను వెంటనే తొలగించాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించినారు. మొబైల్ ఫోన్‌లను నిక్షిప్తం చేయడానికి కొత్తగా రెండు కౌంటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఘాట్‌రోడ్డులోని పాడైన భాగాలను తక్షణమే మరమ్మతులు చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఈవో ఆదేశించారు. దసరాకు వచ్చే వారి కోసం కుమ్మరిపాలెం సెంటర్ నుంచి కష్టా నది వైపు నుంచి కొత్త సబ్వే ద్వారా దుర్గ ఘాట్‌కు చేరుకునేలా ఏర్పాట్లను పరిశీలించారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించే వేదికపై నిర్ణయం తీసుకున్నారు. కనకదుర్గ నగర్ ప్రాంతంలో కొత్తగా నిర్మిస్తున్న బిటుమినస్ (బీటీ) రోడ్డు పనుల పురోగతి, నాణ్యతను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఇంజనీర్ రాంబాబు, దుర్గగుడి అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, పాల్గొన్నారు.

సమాజమే కథా రచనకు ఆలంబన

ప్రముఖ రచయిత సుందర్రావు

ప్రజాశక్తి -విజయవాడసిటీ

సమాజంలో జరిగే సంఘటనలు, కుటుంబ నేపథ్యాలు, అనుభవాలు కథా రచనకు ఆలంబనగా నిలుస్తాయని నంది పురస్కార గ్రహీత, ప్రముఖ రచయిత వాడ్రేవు సుందర్రావు అన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కెబిఎన్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో 'కథా రచన' అనే అంశంపై కార్యశాల నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుందర్రావు మాట్లాడుతూ చిన్న కథ కూడా మనసుల్ని కదిలించగల శక్తి కలిగి ఉంటుందన్నారు. కథ రాయడం అంటే కేవలం పదాలను అమర్చడం కాదని, భావాలను జీవంగా మలచడమే కథారచనలో కీలకమన్నారు. కథలో పాత్రలు మాట్లాడాలి, సంఘటనలు కదలాలి, పాఠకుడు ఆ కథలో తాను మమేకమైపోవాలన్నారు. కథలో స్పష్టమైన ఆరంభం, సంఘర్షణ, పరిష్కారం, ఆకర్షణీయమైన ముగింపు ఉండాలని, భాష సరళంగా, సహజంగా, పాఠకుని హృదయాన్ని తాకేలా ఉండాలని విద్యార్థులకు సూచించారు. కథ కేవలం వినోదం కోసం కాకుండా, ఒక ఆలోచన, విలువల్ని మనసుకు చేరవేయడానికి ఉపయోగపడాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, హిందూ హైస్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ చిన్న సంఘటననైనా సజనాత్మకంగా వర్ణిస్తే అది గొప్ప కథగా నిలుస్తుందని తెలిపారు.

మట్టి గణపతే.. మహా గణపతి

- 7,730 ప్రతిమలతో ప్రపంచ రికార్డు
- పర్యావరణం పట్ల బాధ్యతను పెంచాలి : మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర మహోత్సవాల్లో రెండు ప్రపంచ రికార్డులు సొంతం చేసుకున్న ఎన్‌టిఆర్ జిల్లా కొత్త ఉత్సాహంతో ముందుకు కదిలి పర్యావరణహిత గణేష్ చతుర్థిని జరుపుకునేలా ప్రజలను ప్రోత్సహించేందుకు సరికొత్త ప్రపంచ రికార్డును సొంతం చేసుకుంది. 7,730 ప్రతిమల తయారీతో రికార్డును కైవసం చేసుకుంది. గతంలో మహారాష్ట్రలో 4,464 ఎకోఫ్రెండ్లీ వినాయక ప్రతిమలతో రికార్డు నమోదుకాగా.. మంగళవారం జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో చేసిన ప్రయత్నం కొత్త రికార్డును లిఖించినట్లు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (డబ్ల్యూబీఆర్-లండన్) భారత దక్షిణాది జాయింట్ సెక్రటరీ డాక్టర్ యు.ఇలియాజర్ ప్రకటించారు. రికార్డు సాధించినందుకు సర్టిఫికెట్‌ను, పతకాన్ని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌ఛార్జ్



మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటి నుంచే పర్యావరణం పట్ల బాధ్యతను గుర్తు చేసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఎపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రజా చైతన్యం, సమష్టి కృషి వల్లే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో నగరాన్ని, రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడుకుందామని పేర్కొన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ పి.కృష్ణయ్య మాట్లాడుతూ కృష్ణమ్మ కాలుష్యానికి గురికాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ.. సేవ్ గణేష్.. సే గణేష్ ప్రతిమలతో రికార్డును సొంతం చేసుకున్నట్లు తెలిపారు.

నిమజ్జనానికి ముమ్మర ఏర్పాట్లు

వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి-విజయవాడ

వినాయకుని నిమజ్జనం ఏర్పాట్లు ముమ్మారంగా జరుగుతున్నాయని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా సీతమ్మవారి పాదాలు, వన్‌టౌన్, ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం, యం.జి రోడ్డులో పర్యటించి క్షేత్రస్థాయిలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పెద్ద విగ్రహాలను సీతమ్మ వారి పాదాల వద్ద విజయవాడ నగరపాలక సంస్థ వారు ఏర్పాటు చేసిన పాయింట్లోనే నిమజ్జనం చేయించాలని, చిన్న విగ్రహాలతో తీసుకొచ్చే పూల వ్యర్థాలను నగరపాల సంస్థ వారికి అందించాలని కోరారు. ప్రజలందరూ పర్యావరణహితమైన వినాయకుడిని వాడి పర్యావరణ పరిరక్షణకి సహకరించాలని విన్నవించారు.

ఎన్నికల గోడౌన్‌కు పటిష్ట భద్రత

- కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌కు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశామని, అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సాధారణ తనిఖీలలో భాగంగా విజయవాడ రూరల్ గొల్లపూడిలోని ఇవిఎం, వీవీప్యాట్లను భద్ర పరిచే డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ.. అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌ను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందించడం జరుగుతుందన్నారు. తనిఖీల్లో డిఆర్ఓ ఎం.లక్ష్మీనరసింహం, వై.రామయ్య (టిడిపి,), వై.ఆంజనేయరెడ్డి, (వైసిపి), ఉన్నారు.

తిరువూరులో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - తిరువూరు

తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎ.కొండూరు మండలం, కంభంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. అసోసియేషన్ అధ్యక్షులు చింతల వెంకటరెడ్డి అధ్యక్షత జరిగిన ఈ సదస్సులో నూజివీడు జూనియర్ సివిల్ జడ్జి అనుష పాల్గొని విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ చట్టాలకు లోబడి వ్యవహరించాలని, చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడితే శిక్ష అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎస్.జనార్ధనరావు, మేకల నాగేంద్రప్రసాద్, ఎంఇఒ కేశవరావు పాల్గొన్నారు.

'లిటిల్ బ్రెయిన్స్' ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలు పంపిణీ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

స్థానిక సిద్ధార్థ నగర్లోని లిటిల్ బ్రెయిన్స్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులందరూ మట్టి వినాయకుల తయారీలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పర్యావరణ హితమైనటువంటి మట్టి వినాయకులను పూజించాలని పిల్లలు ఎంతో ఉత్సాహంగా ఈ మట్టి వినాయకుల బొమ్మలను తయారు చేశారు. పాఠశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో పిల్లలందరూ సుమారుగా 500 వినాయక విగ్రహాలను తయారు చేశారు. పాఠశాల తరపున వెయ్యి మట్టి విగ్రహాలను పినమనేని పాలీ క్లినిక్ రోడ్లో ప్రజలకు పంపిణీ చేశారు. పాఠశాల డైరెక్టర్ ముక్కెవి ఫణిప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పర్యావరణానికి హితమైనటువంటి కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో ముక్కెవి ప్రిన్సిపల్ సుధా ప్రవీణ, ముక్కెవి, అకడమిక్ డీన్ డి.గిరిశేఖర్, పాల్గొన్నారు.

గాయపడిన టిడిపి నేతకు పరామర్శ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం

రెడ్డిగూడెం మండలంలోని మద్దులపర్వ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పాలంకి మోహన మురళిరెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. వైద్య చికిత్స అనంతరం ఇంటివద్దనే విశ్రాంతి తీసుకుంటూ కోలుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ మంగళవారం మోహన మురళీరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం రెడ్డిగూడెం లో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

యువతను క్రీడలకు దూరం చేయొద్దు

- బోయ సత్య బాబు

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నగరపాలక సంస్థ మాకినేని బసవ పున్నయ్య స్టేడియం జిమ్ సభ్యత్వ రుసుము పెంచడం సింగ్‌నగర్ ప్రాంతంలో నివసిస్తున్న యువతీ, యువకులను క్రీడలను దూరం చేయడమేనని, ఈ చర్యను వెంటనే విరమించుకోవాలని సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ... సోమవారం జరిగిన నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సమావేశంలో బసవ పున్నయ్య స్టేడియం జిమ్ క్రీడల రుసుం రూ.200 నుండి 500 రూపాయలకు, పెద్దలకు, విద్యార్థులకు రూ.100 నుండి 300 రూపాయలకు పెంచుతూ సమావేశంలో నిర్ణయం చేయడం అత్యంత సోచనీయమని అన్నారు. గతంలో సభ్యత్వ రుసుం, ఏ విధమైన ఫీజులు వసూలు చేయని విధానం ఉండేదని, కానీ సోమవారం జరిగిన స్థాయి సంఘ సమావేశంలో పెద్దలకు రూ.500 , విద్యార్థులకు రూ.200 సభ్యత్వ రుసుము పెంచుతూ తీర్మానం చేయడం క్రీడా విధానం

నుండి యువతను దూరం చేయడమేనని తెలిపారు. నగరపాలక సంస్థ స్థాయి సంఘ సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాలు అవినీతికి , వివాదాస్పద అంశాలుగా పరిణమిస్తున్నాయని తెలిపారు. మేయర్, స్థాయి సంఘ సభ్యులు చేస్తున్న తీర్మానాలు అనుమానాస్పదంగా ఉన్నాయని అన్నారు. పద్మావతి ఘాట్ వీఎంసి పార్కింగ్ టెండర్ సింగిల్ టెండర్ వ్యక్తికి పార్కింగ్ ఫీజు వసూలు టెండర్‌ను ఆమోదించడం వెనక అవినీతికి ఆస్కారంగా ఉందనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం సెప్టెంబర్ 16వ తేదీన జరుగుతున్న సందర్భంగా ఇప్పటికే నగరంలోని బుడమేరు వరద నివారణ చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే, అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. అనేక సమస్యలపై కౌన్సిల్లో ప్రతిపాదన రూపంలో సిపిఎం పక్షంగా పొందుపరచడం జరిగిందని పేర్కొన్నారు.

వివిధ పోటీల్లో కాకతీ అపోలో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- నందిగామ

చైతన్య దీపిక సంస్థ "తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా నందిగామ పట్టణ స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీల్లో కాకతీయ అపోలో విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపారు. "పద్య మంజరి"లో 8వ తరగతికి చెందిన బండి జాహ్నవి ద్వితీయ స్థానం, జూనియర్ వ్యాస రచన విభాగంలో ఏడవ తరగతికి చెందిన నలజాల లాస్య శ్రీ తృతీయ స్థానం, వక్తృత్వంలో ఏడవ తరగతికి చెందిన హేమచరణ్ తృతీయ స్థానం సాధించారు. విజేతలకు పాఠశాల చైర్మన్ కాపా రవీంద్రనాథ్, ప్రిన్సిపాల్ కాపాభారతి, హెచ్ఎం పి.వి.రాఘవులు అభినందించారు.

సులభతర వాణిజ్య సర్వేపై అవగాహన

మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలోని వ్యాపారవేత్తలకు సులభతర వాణిజ్యంపై జరిగే సర్వే గురించి సంపూర్ణ అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ హాలులో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, వ్యాపారవేత్తలకు సులభతర వాణిజ్యంపై కార్యశాల నిర్వహించి కేంద్ర ప్రభుత్వం నిర్వహించే డిపిఐఐటి అవుట్ రీచ్ సర్వే గురించి అందరికీ అర్థమయ్యే రీతిలో పిపిటి ద్వారా వివరించారు, అనంతరం జిల్లా ఎగుమతులు ప్రోత్సాహక మండలి సమావేశం నిర్వహించి పరిశ్రమలకు పలు రాయితీలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పరిశ్రమలు అంతర్గత వ్యాపారాల ప్రోత్సాహక శాఖ (డిపిఐఐటి) ద్వారా వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక (బిఆర్‌ఎపి) కింద పరిశ్రమలు నెలకొల్పిన వ్యాపారవేత్తలతో నేరుగా సర్వే చేస్తుందన్నారు. జిల్లాలో 21 ప్రభుత్వ శాఖలు 2,150 సేవలు అందిస్తున్నాయన్నారు. అందులో ఇప్పటివరకు ఔట్రీచ్‌పై సంబంధిత వినియోగదారులు 2,089 మందికి అవగాహన కలిగించారన్నారు. మిగిలిన వారిలో ముఖ్యంగా మచిలీపట్నం, పెడన, వైయస్సార్ తాడిగడప, గుడివాడ మున్సిపాలిటీల పరిధిలో ఉన్న వ్యాపారవేత్తలకు ఇంకా అవగాహన కలిగించాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆర్ వెంకట్రావు, కేపిఎంజి కన్సల్టెంట్ సౌమి, కార్మిక శాఖ ఇన్చార్జి డిసి ధనలక్ష్మి, అగ్నిమాపక అధికారి ఏసురత్నం, మచిలీపట్నం, తాడిగడప మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, నజీర్, జిల్లా రిజిస్ట్రార్ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

డాక్టర్ కెఎస్ రావుకు పురస్కారం

ప్రజాశక్తి-మోపిదేవి: కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ కృత్తివెంటి శ్రీనివాసరావుకు బీహార్ ప్రభుత్వ రాజభాషా పురస్కారం లభించింది. ఇటీవల పాట్నాలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ డాక్టర్ కే.ఎస్.రావుకు బాబూ గంగా శరణ్ సింహ్ హిందీ భాషా సాహిత్య పురస్కారం ప్రదానం చేశారు. లక్ష రూపాయలు నగదు బహుమతి అందజేశారు. హిందీ భాషా సాహిత్యాలకు విశేషంగా సేవ చేసిన వివిధ రంగాల ప్రముఖులకు బీహార్ ప్రభుత్వం ప్రతియేటా రాజభాషా పురస్కారాలు, నగదు బహుమతులు ప్రదానం చేస్తోంది. కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శిగా దశాబ్దానికి పైగా వివిధ భాషా సాహిత్యాల అభివృద్ధికి చేసిన సేవలకు డాక్టర్ శ్రీనివాసరావు వివిధ రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అనేక జాతీయ సంస్థల నుంచి పలుమార్లు పురస్కారాలు అందుకున్నారు. బీహార్ రాష్ట్ర రాజభాషా పురస్కారం అందుకున్న సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరావుకు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరంలోని వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ అండ్ జనరల్, శ్రీరామ ఎంటర్ప్రైజెస్, గోదావరి సీడ్స్, పెస్టిసైడ్స్ అండ్ జనరల్ ఎరువులు దుకాణాలను వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖల అధికారులతో కూడిన జాయింట్ ఇన్స్పెక్షన్ టీం తనిఖీ చేసింది. స్టాక్ రిజిస్టర్లు, గోడౌన్‌లోని ఎరువుల సరుకును తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండల వ్యవసాయ అధికారి కే శివప్రసాద్, తాహసిల్దార్ కట్ట వెంకట శివయ్య, ఎస్ఐ డి.సుభాషిని, వ్యవసాయ విస్తరణ అధికారి అరుణ్ కుమార్ పాల్గొన్నారు. **మోపిదేవి:** మోపిదేవిలో ఎరువుల షాపులను అధికారులు తనిఖీలు చేశారు. మంగళవారం రెవెన్యూ పోలీస్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో టీంగా ఏర్పడి ఎరువులు షాపులను పూర్తిగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఏవో హబ్సిబా రాణి మాట్లాడుతూ ఎరువులను ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని సూచించారు. యూరియా కొంటే మరొకటి కొనుగోలు చేయాలని ఆంక్షలు పెట్టవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సత్యనారాయణ, రెవెన్యూ ఆర్ఐ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు. **కంకిపాడు:** కంకిపాడు

మండల పరిధిలోని పలు ఎరువుల విక్రయ దుకాణాలపై అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్టాక్ రిజిస్టర్, భౌతిక నిల్వలను పరిశీలించి డాక్యుమెంటేషన్ లోపాలు గుర్తించారు. డాక్యుమెంటేషన్ లోపాలు ఉన్నందున, సంబంధిత సంస్థల అమ్మకాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ తనిఖీలలో స్వర్ణలత, ఉషా రాణి, బాబూరావు, తాసిల్దార్ భవనారాయణ, ఎస్సై సందీప్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి : మండలి

ప్రజాశక్తి-చల్లపల్లి: యువత నూతన ఆవిష్కరణలు సద్వినియోగం చేసుకోవాలని అవనిగడ్డ శాసనమండలి సభ్యులు మండలి బుద్ధప్రసాద్ కోరారు. మంగళవారం చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో వివేకానంద డిగ్రీ, విజయ జూనియర్ కళాశాలల విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. బుద్ధప్రసాద్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ ద్వారా అందుబాటులోకి వచ్చిన విజ్ఞాన సర్వస్వాన్ని వినియోగించుకుని విద్యార్థులు ఉన్నత అవకాశాలు అందుకోవాలని సూచించారు. జీవితాన్ని మలుపు తిప్పే ఇంటర్మీడియట్ విద్య చదివే విద్యార్థులు మంచి స్నేహాలు చేయాలని సూచించారు. చెడు స్నేహాలు చేస్తే కలిగే దుష్ఫలితాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ విడియాల చక్రవర్తి, విజయా

మాట్లాడుతున్న మండలి బుద్ధప్రసాద్

అకాడమీ ప్రిన్సిపాల్ నాగళ్ళ భీమారావు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, సీఐ కే ఈశ్వరరావు, ఎస్ఐ సుబ్రహ్మణ్యం, కళాశాల కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్, ప్రిన్సిపాల్స్ పెమ్మసాని రమేష్ బాబు, రహీమ్ పాల్గొన్నారు.

లావణ్య, త్రివేణిలకు అభినందన

ప్రజాశక్తి, గుడ్లవల్లేరు: గుంటూరులోని విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో ఈ నెల 21 నుండి 23 తేదీలలో నిర్వహించిన అంతర్జాతీయ వర్క్‌షాప్ నెక్స్ట్ జెన్ బయో కనెక్ట్ 2౩25లో అసిస్టెంట్ ప్రొఫెసర్ డి లావణ్య, బీఫార్మసీ 4వ సంవత్సర విద్యార్థిని ఎన్ త్రివేణి విజయం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్‌లో లావణ్య ఆల్వరిన్ అనే ఔషధ మోతాదుని కనిపెట్టే పద్ధతులపై ఈ పోస్టర్‌ను ప్రదర్శించి రెండవ బహుమతిని గెలుచుకుంది. అలాగే ఎన్ త్రివేణి ఈ పోస్టర్‌ని ప్రదర్శించి రెండవ స్థానంలో నిలిచిందని చెప్పారు. ఈ సందర్భంగా డి లావణ్యను, ఎన్ త్రివేణిను కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు డాక్టర్ షేక్ అమీనాభి, డాక్టర్ పి రవిశ, డాక్టర్ టి ప్రశాంతి, డాక్టర్ టి బాలకృష్ణ, బి సత్య శ్రీ తదితరులు అభినందించారు.

75 మందికి అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు స్థానిక లయన్స్ సేవా భవనంలో వల్లభనేని పుష్పావతి వర్ధంతి సందర్భంగా 75 మంది నిరుపేదలకు అన్నదానం, దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపిసి ప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెరుమల్లు, జంగం మోహన్‌రావు, మల్లికార్జునరావు దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

28న వీరాంజనేయ దేవస్థానం హుండీ లెక్కింపు

ప్రజాశక్తి-పామర్రు: ఈ నెల 28వ తేదీ గురువారం ఉదయం పది గంటలకు మండల పరిధిలోని ఉండ్రపూడి-పోలవరం అడ్డరోడ్డు వద్ద వేంచేసి ఉన్న శ్రీ వీరాంజనేయ దేవస్థానం హుండీ లెక్కింపు జరుగుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి పివిఎన్వి ప్రసాద్ రావు మంగళవారం తెలిపారు. సంబంధిత తనిఖీ అధికారి సమక్షంలో జరిగే ఈ హుండీ లెక్కింపుకు ఆసక్తి కలిగిన గ్రామస్తులు ముందస్తు అనుమతితో పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు.

వినాయకుని విగ్రహాలు పంపిణీ

ప్రజాశక్తి-ఉంగుటూరు: మండలంలోని తేలప్రోలు గ్రామంలో మాజీ గ్రామ సర్పంచ్ గుంటక పుల్లారెడ్డి జ్ఞాపకార్థం ఆయన అల్లుడు బొమ్మారెడ్డి సత్యనారాయణ, కుమారుడు వెంకటేశ్వర రెడ్డి మట్టి వినాయక విగ్రహాలను మంగళవారం గ్రామస్తులకు అందించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో పుల్లారెడ్డి జ్ఞాపకార్థం ఈ విగ్రహాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాగంటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

పశువుల దాణా పంపిణీ

ప్రజాశక్తి-ఉంగుటూరు: పశువులకు దాణా వేయడం వల్ల మంచి నాణ్యతతో కూడిన పాల ఉత్పత్తి పెరుగుతుందని తేలప్రోలు పశు వైద్యాధికారి డాక్టర్ చింతల మల్లిబాబు అన్నారు. మండలంలోని తేలప్రోలు పశు వైద్యశాలలో మంగళవారం 50 శాతంతో పాడి రైతులకు పశువుల దాణా సరఫరా చేశారు. ఈ సందర్భంగా మల్లిబాబు మాట్లాడుతూ ఈ దాణా మంచి నాణ్యత కలిగి ఉంటుందని, దీనిని పశువులకు మేపడం వల్ల పాలు ఎక్కువగా ఉత్పత్తి అవ్వడమే కాకుండా పాల నాణ్యత కూడా పెరుగుతుందని, ఇది ఆవులు గేదెల సంతానోత్పత్తికి సహాయపడుతుందని, గర్భధారణ సమస్యలను తగ్గిస్తుందని, ఆరోగ్యకరమైన దూడలు పుట్టడానికి తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు ఎంపిపి వడ్లమూడి సరోజినీ, తేలప్రోలు గ్రామ సర్పంచ్ లాం దిబోరా, తేలప్రోలు పిఎసిఎస్ చైర్మన్ ఆరుమళ్ల వెంకటకృష్ణారెడ్డి, గ్రామస్తులు మనోజ్ రెడ్డి, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ నాగార్జున పాల్గొన్నారు.

పామర్రు మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణ స్వీకారం

మాట్లాడుతున్న ఎంపి బాలశౌరి

ప్రజాశక్తి-పామర్రు: రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మచిలీపట్నం ఎంపి వల్లభనేని బాలసౌరి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. పామర్రు మార్కెట్ యార్డ్ పాలకమండలి నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం స్థానిక మార్కెట్ యార్డులో సోమవారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపి బాలసౌరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను సక్రమంగా రైతులకు అందించేందుకు రైతు అనుబంధ సంఘాలు పనిచేయాలన్నారు. పామర్రు నుండి గుడివాడ వెళ్లే రహదారిపై గుడివాడలో ఉన్న రెండు రైల్వే దగ్గర ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు 350 కోట్ల రూపాయలతో 2.7 కిమీ ఫ్లైఓవర్ నిర్మాణం త్వరలో పూర్తికానున్నదని అన్నారు. గుడివాడ నుండి కంకిపాడుకు 600 కోట్ల రూపాయలతో 27 కిలోమీటర్లు గ్రీన్ ఫీల్డ్ రోడ్డుకు త్వరలో అనుమతులు వస్తాయన్నారు. మచిలీపట్నం నుండి విజయవాడ వరకు ఉన్న నాలుగు లైన్ల జాతీయ రహదారిని ఆరు లైన్లుగా విస్తరించనున్నట్లు తెలిపారు. పామర్రు-చల్లపల్లి హైవేను కేంద్ర హైవేగా మార్చి రోడ్డు విస్తరణ పనులు చేస్తామన్నారు. మంగళగిరిలో ఉన్న ప్రతిష్టాత్మక ఎయిమ్స్ హాస్పటల్‌కు సాటిలైట్ సెంటర్‌ని త్వరలో పామర్రులో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. వర్ల రామయ్య మాట్లాడుతూ టిడిపిలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం దక్కుతుందన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు అవసరమైన గిడ్డంగు సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువస్తానని రైతులు దాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్

సిక్స్ పథకాలలో స్త్రీ శక్తి పథకం ద్వారా పేద మహిళలకు ఆర్థిక భారాన్ని తగ్గించామన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అధ్యక్షత వహించగా యార్డు చైర్మన్‌గా జన్ను శోభన్‌బాబు, 17 మంది పాలకమండలి సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, కృష్ణాజిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు దండమూడి చౌదరి, పామర్రు మండల అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్, ముదునూరి శివకృష్ణ, చాట్ల పెద్ద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు వేతనాలు పెంచాలి

- యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ ధనలక్ష్మి

సభలో మాట్లాడుతున్న ధనలక్ష్మి

ప్రజాశక్తి మైలవరం

ఆశా వర్కర్లకు వేతనాలను పెంచుతామని ఇచ్చిన హామీని టిడిపి కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, కనీస వేతనాన్ని అమలు చేయాలని ఆశా వర్కర్స్ (సిఐటియు) యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ ధనలక్ష్మి డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ యూనియన్ ఎన్‌టిఆర్ జిల్లా ఆరవ మహాసభ మైలవరంలోని మారుతీ కల్యాణ మండపంలో మంగళవారం జరిగింది. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తిపాటి జ్యోతి పతాకావిష్కరణ చేశారు. ఇటీవల మృతి చెందిన సిపిఎం, ఇతర ప్రజా సంఘాల నాయకులకు సంతాప సభ తీర్మానాన్ని దయామని ప్రవేశపెట్టారు. అనంతరం ధనలక్ష్మి మాట్లాడుతూ రాబోయే కాలంలో జరిగే పోరాటాలకు ఈ మహాసభ గీటురాయి కానుందని అన్నారు. ఆశాలపై రాజకీయ వేధింపులు ఆపాలని, జనాభా ప్రాతిపదికన ఆశాలకు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్యపరమైన సేవలందించడంలో ఆశా వర్కర్ల కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. టిడిపి కూటమి ప్రభుత్వం గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సిహెచ్ .శ్రీనివాస్ మాట్లాడుతూ ఎర్రజెండా ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి అనేక రంగాల్లో కార్మికుల హక్కులను సాధించుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలను ఆమోదించారు. ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలని, నాణ్యమైన ఫోనులను ఇవ్వాలని, సెలవులు ఇవ్వాలని, దహన సంస్కారాల ఖర్చులు ఇవ్వాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని ఈ మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది.

నూతన కమిటీ ఎన్నిక

ఈ మహాసభలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎ కమల, జిల్లా అధ్యక్షురాలుగా పి జ్యోతి, జిల్లా కోశాధికారిగా పి లక్ష్మి, ఉపాధ్యక్షులుగా ఎస్ దుర్గ, లక్ష్మి, ఎం తిరుమల దేవి, జె నాగేశ్వరి, పి చంద్రకళ, సహాయ కార్యదర్శిగా దేవి కుమారి, ఈ కమల, సుధారాణిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాలలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ వెంకటేశ్వరరావు, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ కమల, జ్యోతి, సిఐటియు జిల్లా కార్యదర్శి సుధాకర్, పాల్గొన్నారు.

చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి : ఐద్వా

ప్రజాశక్తి-విస్సన్నపేట

మహిళల రక్షణ కోసం తీసుకొచ్చిన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి శ్రీదేవి అన్నారు. విస్సన్నపేటలోని స్థానిక సుందరయ్య భవనంలో ఐద్వా ఆధ్వర్యంలో మంగళవారం విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఐద్వా విస్సన్నపేట మండల అధ్యక్షురాలు వినుకొండ రంగరాణి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఐద్వా జిల్లా కార్యదర్శి శ్రీదేవి హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యం, గంజాయి అమ్మకాలు విచ్చలవిడిగా ఉన్నాయని, వీటి ద్వారా యువత పాడైపోతుందని తెలిపారు. వీటిని సేవించి మహిళాపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని తెలిపారు. మహిళల రక్షణకు కొన్ని చట్టాలు వచ్చినా వాటిని అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి కరెడ్ల ధనలక్ష్మి భవాని కళ్యాణి జ్యోతి శుభకరిణి రత్నకుమారి గద్దల రాణి సిఐటియు మండల కన్వీనర్ ఆకుల శ్రీనివాసరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు విస్సంపల్లి నాగరాజు పాల్గొన్నారు.

సిపిఎం అభిమాని మృతి

ప్రజాశక్తి-వత్సవాయి

సిపిఎం సానుభూతిపరుడు, వత్సవాయికి చెందిన రాయల ఏసు (75) వయోభారంతో మంగళవారం మృతి చెందారు. రాయల ఏసుకు భార్య సామ్రాజ్యం, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు, మనవళ్లు మనవరాళ్లు ఉన్నారు. ఏసు మృతదేహాన్ని పార్టీ మండల కార్యదర్శి బి.రాము, శాఖకార్యదర్శి కె చిన్నవెంకటేశ్వర్లు, గంగుల వెంకటేశ్వర్లు, ఏసుపోగు వెంకటరత్నం, బూతపల్లి బిక్షం సందర్శించి నివాళులర్పించారు. ఏసు మృతదేహంపై సిపిఎం జిల్లా నాయకులు హనుమంతరావు కప్పి శ్రద్ధాంజలి ఘటించారు.

బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాశక్తి -వీరులపాడు

వీరులపాడు మండలంలోని నరసింహారావుపాలెం గ్రామ సచివాలయంలో వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, బాలకార్మికుల గురించి అవగాహనా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ సోషల్ వర్కర్ ప్రసాద్ మాట్లాడుతూ.. బాల బాలికలు విద్య ద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు. బాల్య వివాహాలు వల్ల జరిగే నష్టాలు, వారి భవిష్యత్తు గురించి వివరించారు.

సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు

ప్రజాశక్తి - తిరువూరు

తిరువూరు మండలంలో రైతులకు సరఫరా చేయాల్సిన యూరియాను తెలంగాణకు తరలిస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదుల మేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని పలు తెలంగాణ సరిహద్దు గ్రామాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. మండల పరిధిలో మొత్తం ఐదు చోట్ల చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నట్లు సీఐ కె.గిరిబాబు తెలిపారు. అక్కపాలెం, పెద్దవరం, వేంసూరు అడ్డరోడ్డు, తిరువూరు అష్టలక్ష్మి గుడి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. ఆంధ్ర నుంచి తెలంగాణకు యూరియా ఇసుక అక్రమ తరలింపులు జరగకుండా నిరం తరం నిఘా ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-వత్సవాయి

మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయంకు తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని హుమాయిన్ నగర్‌కు చెందిన కావాటి రవికుమార్, భగవతి దంపతుల కుమారుడు, కోడలు సాయి, వరలక్ష్మీ దంపతులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి బిహెచ్‌విఎస్ఎన్ కిషోర్ కుమార్ సూచనల మేరకు తిరుపతమ్మ అమ్మవారి నిత్యాన్నదాన పథకానికి రూ.50 వేలు, గో సంరక్షణకు రూ.50 వేలు విరాళంగా అందజేశారు. విరాళాన్ని ఆలయ ధర్మకర్తలు పొలాది వెంకటరమణ, బెజవాడ శ్రీనివాసరావు, ఆలయ ఈఈ ఎల్ రమ, ఆలయ సూపరింటెండెంట్ లక్ష్మణ్ సమక్షంలో అందజేశారు.

సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

జగ్గయ్యపేట మండలంలోని కె.అగ్రహారం గ్రామానికి చెందిన ఆనంగి నాగవాణి, బొడ్డు రేణుక, మల్కాపురం గ్రామానికి చెందిన సోంపొంగు ఏసు, చిలకల్లు గ్రామానికి చెందిన శివరాత్రి వీర రాఘవులు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు హాస్పటల్‌లో చికిత్స పొందారు. ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ అయిన అనంతరం వచ్చిన వైద్య ఖర్చులను తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేశారు. దీనికి స్పందించిన ప్రభుత్వం బాధితులకు ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. మంగళవారం ఎమ్మెల్యే రాజగోపాల్ స్వయంగా బాధితులకు సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుండ్ల కృష్ణారావు, ఘనపనేని పిచ్చయ్య, మల్లెబోయిన జ్వాలా తదితరులు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

జగ్గయ్యపేట మండలంలోని షేర్ మహమ్మద్‌పేట జిల్లా పరిషత్ పాఠశాలలో 2025- 26 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను అక్షర ఫౌండేషన్, సుదీక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ప్రథమ స్థానంలో 572 మార్కులు సాధించిన సయ్యద్ అజామాబానుకు గోల్డ్ మెడల్, మెమెంటో, డిక్షనరీ, ద్వితీయ స్థానంలో 535 మార్కులు సాధించిన జుజ్జువరపు రోహితలను పాఠశాల హెచ్ వాణి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వాణి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంగాచార్యులు, రఫీ, శివగంగాధర్, కోటేశ్వరి, మధుసూదన్ రావు విద్యార్థులు పాల్గొన్నారు.

కంచికచర్లలో దొంగల బీభత్సం

ప్రజాశక్తి-కంచికచర్ల

కంచికచర్ల మండలం పరిటాల జాతీయ రహదారి ప్రక్కనున్న ఆంజనేయ స్వామివారి గుడిలో దొంగలు బీభత్సం సృష్టించారు. సోమవారం అర్ధరాత్రి ప్రాంతంలో ఆంజనేయ స్వామి గుడిలోకి గుర్తు తెలియని అగంతకులు ప్రవేశించి ఉత్తరం వైపు ఉన్న ద్వారంను పగలగొట్టి గర్భ గుడిలోకి ప్రవేశించారు. గర్భగుడి ద్వారం తలుపు గడికి ఉన్న తాళాన్ని వంచి స్వామివారికి ధరింపజేసే సుమారు 10 కేజీల వెండి ఆభరణాలు, నగదును దొంగతనం చేశారు. స్వామి వారికి అలంకరించే మకర తోరణం, వెండి కవచం, ఒంకారపు వెండి తొడుగు, పాదములు, శఠరి, వెండి బిందె, చిన్న వెండి విగ్రహంను దొంగలు దోచుకుపోయారు. ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించిన ముగ్గురు దుండగులు ఈ దొంగతనానికి పాల్పడినట్టు సిసి ఫుటేజ్ ల ద్వారా పోలీసులు గమనించారు. సోమవారం రాత్రి ఆలయ పూజారి పూజాది కార్యక్రమాలు ముగించుకొని తాళాలు వేసి వెళ్లారు. మంగళవారం ఉదయం ప్రధాన ద్వారం తాళాలు తెరవగా గర్భగుడి తాళాలు పగలగొట్టి ఉండటాన్ని గమనించి ఆలయ సూపర్వైజర్ రామారావుకు సమాచారం అందించాడు. రూరల్ సిఐ చవాన్, కంచికచర్ల ఎస్ఐ విశ్వనాధ్ ఆలయానికి చేరుకొని, దొంగతనం జరిగిన తీరును సమీక్షించారు. ఆలయ సూపర్వైజర్ రామారావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

తిరుపతమ్మ దేవస్థానం హుండీ లెక్కింపు

ప్రజాశక్తి-వత్సవాయి

మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో వేంచేసియున్న తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో ఇఓ సహాయక కమిషనర్ బిహెచ్ వెంకట సత్య నాగ కిషోర్ కుమార్ సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమం మంగళవారం జరిగింది. జిల్లా సహాయ కమిషనర్, ధర్మకర్తల మండలి చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, పాలకమండలి సభ్యుల పర్యవేక్షణలో సేవాదళం సభ్యులు, సిబ్బంది సమక్షంలో 79 రోజులకు వచ్చిన నగదును లెక్కించగా రూ .94,58,457 నగదు గుడికి ఆదాయంగా వచ్చాయి..

ఆటో కార్మికుల ర్యాలీ

ప్రజాశక్తి - తిరువూరు

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్న నేపథ్యంలో తమకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఆటో కార్మికులు తిరువూరులో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అయ్యప్పస్వామి ఆలయం నుండి మెయిన్ రోడ్డు మీదగా జైభవి సెంటర్, బస్టాండ్, తహశీల్దార్ కార్యాలయం వరకు ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులు మాట్లాడుతూ.. ఉచిత బస్సు ప్రయాణానికి తాము వ్యతిరేకం కాదని, దీనివల్ల మాకు కిరాయిలు తగ్గుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో కార్మికుడికి వాహన మిత్ర పథకం కింద రూ.25 వేలు ఇవ్వాలని, పెట్రోల్, డీజిల్‌కు విధించిన వ్యాట్ తగ్గించాలని, జీవో 21 రద్దు చేయాలని, ఫెనాల్టీలు, ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గించాలని, పట్టణ, మండల కేంద్రాలలో ప్రయాణికులకు అవసరమైన చోట ఆటో స్టాండులు పెట్టుకోవటానికి పార్కింగ్ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, నాయకులు ఎస్కే.భద్రం, ఎ.రవి, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రేమ్ చందు, గోపి, పి.శ్రీను, కొండ, రాంబాబు, గురవయ్య, అంజయ్య, రాజు, నాగేశ్వరరావు, సాంబ శివరావు సురేష్ పాల్గొన్నారు.

మధ్యంతర కౌన్సిల్‌ను విజయవంతం చేయండి : యుటిఎఫ్

ప్రజాశక్తి-విస్సన్నపేట

ఈ నెల 31న మైలవరంలో జరిగే యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా మధ్యంతర కౌన్సిల్‌ను విజయవంతం చేయాలని యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి బిసిహెచ్‌వి సూర్యనారాయణ కోరారు. మంగళవారం సాయంత్రం విసన్నపేట యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన మండల శాఖ కార్యవర్గ ఉపాధ్యాయుల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న యుటిఎఫ్ సేవలను ఉపాధ్యాయులకు మరింత చేరువ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఏ మురళి, సిహెచ్ చంటిబాబు, జిల్లా కౌన్సిలర్ పి రామకృష్ణారెడ్డి, మండల నాయకులు కె రంగా, విస్సంపల్లి రవి, సిహెచ్ లక్ష్మయ్య, వి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం

విజ్ఞాన్ స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలో స్థానిక విజ్ఞాన్ స్కూల్‌లో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే స్వయంగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి మాట్లాడుతూ.. "మట్టి విగ్రహాలనే వాడదాం, పర్యావరణాన్ని కాపాడుదాం' అని తెలిపారు.

మంచినీటి కోసం అల్లాడుతున్న జనం

డ్రమ్మును రోడ్డుపై ఉంచి ట్యాంకర్ కోసం ఎదురుచూస్తున్న జనాలు

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం వెంకట నరసింహాపురంలో మంచినీటి కోసం జనం అల్లాడుతున్నారు. విద్యుత్ స్తంభాలు వేయటానికి తీసిన గోతుల వల్ల పైపులైన్లు పగిలిపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. ఐదు రోజులుగా ఈ పరిస్థితి కొనసాగుతోంది. ఈ గ్రామంలో మూడు వేల జనాభా ఉంటుంది. దుర్గాపురంలో ఉన్న బోర్ల ద్వారా మెయిన్ పైపుతో గ్రామంలోకి సరఫరా చేసి ట్యాంకు ద్వారా జనానికి పంపిణీ చేస్తున్నారు. అయితే గ్రామంలో విద్యుత్ స్తంభాల మార్పిడికి అధికారులు సిద్ధమయ్యారు. స్తంభాలు పాతడానికి కొత్తగా గోతులు తవ్వారు. ఆ సమయంలో కింద ఉన్న పైపులైన్లు పగిలిపోయాయి. నాలుగవ రోడ్డులో, మూడవ రోడ్డులో ఈ పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు. పైపులు పగిలిపోవడంతో నీటి సరఫరాను నిలుపుదల చేశారు. ఫలితంగా జనం నీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ అధికారులు ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేసిన ఎటూ చాలని పరిస్థితి ఉందని అంటున్నారు. ముఖ్యంగా 4వ రోడ్డు లో కరెంటు స్తంభాలు వేసే వాటర్ పైప్ లైన్ పగిలిపోయింది. మూబు రోజులైనా పునరుద్ధరించలేదు. ఇంకా స్తంభాలు వేయాలి కనుక తిరిగి డామేజీ అయ్యే అవకాశం ఉంది కనుక ఆ పనులు పూర్తయ్యాక పైప్ లైనుకు మరమ్మతులు చేస్తామని చెపుతున్నారు. దీనితో మూడు రోజులుగా ట్యాంకర్లతో పోసే నీరు గ్రామస్తులకు సరిపోవడంలేదు. నీళ్లు ఒక వైపు నుంచే పోసుకుంటూ వెళ్ళడం వల్ల రోడ్డు మధ్య నుంచి చివరి వరకూ జనానికి నీరు అందడం లేదు. ట్యాంకర్ల ట్రిప్పులు పెంచితే తప్ప నీరు అందరికీ అందేలా లేవు. మరలా డామేజ్ అవుతుందని మరమ్మతులు చేయకపోవడం కరెక్టు కాదని అంటున్నారు. డామేజ్ కాకుండా స్తంభాలు వేసుకోవాలని స్థానికులు చెబుతున్నారు. పంచాయతీ సిబ్బంది స్తంభాలకు గోతులు తీసే సమయంలో ఉండి పైపులు పగలకుండా చూడాలని మహిళలు కోరుతున్నారు.

విజృంభిస్తున్న దోమలు

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి మండలంలోని పలు గ్రామాల్లో దోమలు విజృంభిస్తున్నాయి. గ్రామపంచాయతీ అధికారులు పారిశుధ్యంపై పట్టించుకోకపోవడంతో దోమలు చెల్లంగిపోతున్నాయి. వర్షాకాలం సీజన్ కావడంతో దోమలు బీభత్సంగా ఉండటంతో ప్రజలు దోమలతో అల్లాడిపోతున్నారు. జ్వరాలు రావడంతో ఆసుపత్రులు బాట పడుతున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో దోమల ముందు పిచికారి చేసేందుకు ఫాగింగ్ మిషన్లు ప్రభుత్వం అందజేసినప్పటికీ అవి మూలనపడి ఉన్నాయి. గ్రామ పంచాయతీలకు 70 వేల రూపాయలతో ప్రభుత్వం ఫాగింగ్ మిషన్ అందించినప్పటికీ గ్రామపంచాయతీ అధికారులు దోమలు ముందు పిచికారీ చేయడం లేదు. ఫాగింగ్ యంత్రాలను వాడటం లేదు. మేజర్ పంచాయతీలైన మోపిదేవి పెదప్రోలు పెదకళ్ళేపల్లి గ్రామపంచాయతీలో సైతం ఫాగింగ్ మిషన్ వినియోగించుకోవడంతో ఆయా గ్రామాల ప్రజలు గగోలు పెడుతున్నారు. అధికారులు స్పందించి ఇప్పటికైనా ఫాగింగ్ మిషన్లతో దోమలు ముందును మండలంలో పిచికారీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యా వికాస్‌లో వినాయక చవితి

ప్రజాశక్తి-గుడివాడ : వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మంగళవారం విద్యావికాస్ ప్రాంగణంలో చిన్నారులచే గణపతి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యావికాస్ డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు చిన్నారులు అలాగే వారి తల్లిదండ్రులనుద్దేసించి మాట్లాడుతూ పర్యావరణానికి హాని లేని మట్టి, పసుపు, పిండి, చెట్ల ఆకులు, కాగితాలతో తయారు చేసిన గణేషుని విగ్రహాలని చిన్నారులు తమ తమ ఇంటివద్దనుండి తీసుకువచ్చి ఏర్పాటు చేయడం ఎంతో ముదావహమన్నారు. అనంతరం రెండవ తరగతి చిన్నారులు మీగడ దివ్యశ్రీ, కోడూరు దాక్ష్యాణిలు చేసిన నృత్య ప్రదర్శనలు తల్లిదండ్రులను మైమరపింప చేశాయన్నారు.

ప్రైమరీ, హైస్కూల్ హెడమాస్టర్స్ చక్కగా పండుగ ప్రాముఖ్యతను వివరించారు. అలాగే విద్యావికాస్ లో అన్ని మతాలను గౌరవిస్తూ ప్రతి పండుగను వేడుకలా నిర్వహిస్తామని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-విజయవాడ : పర్యావరణ పరిరక్షణలో భాగంగా గత 20 సంవత్సరాలుగా ఏటేటా వినాయకచవితి పండుగకు ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని పైలెట్ సర్వీస్ స్టేషన్ పెట్రోలు బంకు యజమాని ఎంవివి సత్యనారాయణ, నందకిశోర్ అన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని విజయవాడ మహాత్మాగాంధీరోడ్డులోని పెట్రోలు బంకులో మంగళవారం ఉచితంగా 500 మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ శారు. ఈ కార్యక్రమంలో వైఒసిఎల్ ఎన్‌టిఆర్ జిల్లా సేల్స్ ఆఫీసర్ దేవరపల్లి నరేష్, పైలెట్ సర్వీస్ స్టేషన్ పెట్రోలు బంకు మేనేజర్ కె.వెంకటప్పయ్య పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: చిలకలపూడి పాండురంగ హై స్కూల్‌లో డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొహిబిషన్ ఎస్ఐ చందన మాట్లాడుతూ దేశం అభివద్ధి చెందాలంటే విద్యార్థుల పాత్ర ఎంతో గణనీయమైందని, యువతీ యువకులు విద్యార్థులు డ్రగ్స్ అనే విషపు ఊపిరిని తీసుకుంటూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. డ్రగ్స్ శరీరానికి హానికరం మాత్రమే కాదు కుటుంబం, సమాజాన్ని నష్టం కలిగిస్తుందని ఒకసారి వాడటం మొదలుపెడితే మానడం కష్టమని, డ్రగ్స్ వాడకంతో వచ్చే సమస్యలలో ముఖ్యమైనవి గుండె సంబంధిత మానసిక వ్యాధులు పై ప్రభావితం చేస్తాయని, కుటుంబ సమస్యలు నేరాల బాటలోకి వెళ్లే ప్రమాదం ఉందని, దేశ అభివద్ధిలో మన పాత్ర ఉండాలి అంటే మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవడానికి నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 ను విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలపూడి ప్రొహిబిషన్ ఎస్సై చందన తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): వినాయక చవితి పండుగ సందర్భంగా వాసు దేవ ఫ్రెండ్ సర్కిల్ సౌజన్యంతో మంగళవారం రాత్రి రామానాయుడుపేటలోని వాసుదేవ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ వద్ద మట్టి వినాయక ప్రతిమలను మంత్రి కొల్లు రవీంద్ర ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్లాస్టిక్, రసాయనిక వినియోగాన్ని తగ్గించి పర్యావరణహితంగా తయారు చేసిన మట్టి విగ్రహాలతో వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్,టిడిపి నగర అధ్యక్షులు లోగిశెట్టి వెంకటస్వామి ఇతర కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం:** హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్ల కూడలిలో వినాయక చవితి పురస్కరించుకుని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు 500 మట్టి వినాయకుడి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి మూర్తి, నందిగం వెంకటేశ్వరరావు, హనుమంతు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. విజయవాడ రోడ్లోని పుట్టగుంట సతీష్ ప్రాంగణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో నండూరి శర్మ, శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ నందిగం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో పరుచూరి వైష్ణవి ఫౌండేషన్ సహకారంతో మట్టి వినాయకుని విగ్రహాలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ అక్కినేని రాఘవేంద్రరావు, మన్నే శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నాయకులు అట్లూరి రాజశేఖర్, అక్కినేని శ్రీనివాస ప్రణీంద్ర పాల్గొన్నారు. ధనలక్ష్మి నర్సింగ్ హోమ్, ఎ19 న్యూస్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డా.బలరామకృష్ణ, సుర్జిత్ పాల్గొన్నారు. **ఉంగుటూరు:** మండలంలోని తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో విద్యార్థులు వెయ్యి మట్టి వినాయక విగ్రహాలను స్వయంగా తయారు చేసి మంగళవారం పొట్టిపాడు గ్రామంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ సుంకర రాంబ్రహ్మం, డిప్లొమా ప్రిన్సిపాల్ దేవినేని మురళీకృష్ణ, కనకమేడల నిత్యా, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు. **మొవ్వ:** మండలంలోని పెదముత్తేవి శ్రీ లక్ష్మీపతి స్వామి విద్యా విహార్ సంస్కృత ఉన్నత పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాలను ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయని కె.మాధవి తెలిపారు. **మచిలీపట్నం అర్బన్:** పద్మావతి మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సింగరాజు భారతి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహ ప్రతిమలను కళాశాల ప్రాంగణంలో పంపిణీ చేశారు.

గుడివాడ : స్థానిక శోభనా కంప్లెక్స్ ఎదురుగా టిడిపి నాయకుడు దేవరపల్లి కోటి ఆధ్వర్యంలో మట్టి వినాయకుడు, మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగం చిట్టిబాబు, పెన్నేర్ రమేష్, కొడాలి రాజా పాల్గొన్నారు. స్థానిక నెహ్రూచౌక్ సెంటర్‌లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను వన్‌టౌన్ సిఐ శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. **ఘంటసాల:** ఘంటసాల సెంటర్లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో వంద మట్టి వినాయక విగ్రహాలను ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి చేతులు మీదగా ఉచితంగా పంపిణీ

మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న మంత్రి రవీంద్ర

కిల్కారి సేవలు సద్వినియోగానికి కృషి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో గర్భిణీలు, బాలింతలు, కిల్కారి సేవలు సద్వినియోగం చేసుకునేలా వైద్యాధికారులు కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎస్.శర్మిష్ఠ సూచించారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో కిల్కారి సేవలపై జిల్లా స్థాయి మెడికల్ ఆఫీసర్స్‌కు శిక్షణ,మరియు సేవలు వినియోగం పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి మాట్లాడుతూ జిల్లా లో కిల్కారి కాల్ వచ్చినపుడు వినే గర్భిణీలు, బాలింతలు సంఖ్య పెరగాలన్నారు. మాత శిశు మరణాలు తగించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కిల్కారి కాల్ సర్వీస్‌ని ప్రవేశం పెట్టటం జరిగిందన్నారు. గర్భిణీ 4వ నెల మొదలుకొని బిడ్డ వన్ ఇయర్ వచ్చే వరకు కిల్కారి కాల్స్ వస్తాయన్నారు. వాయిస్ కాల్స్ వారినికి ఒక సారి వస్తాయి 2 నిమిషాలు లోపు ఉంటుంది,వచ్చి తల్లీ బిడ్డ ల ఆరోగ్య క్షేమ సమాచారిని అందచేస్తూదన్నారు. ఆశ నోడల్ ఆఫీసర్స్ పిహెచ్‌సి పరిధిలో ఉన్న గర్భిణీలు, బాలింతలకు కిల్కారి గురించి అవగాహన కలిపించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ప్రేమ్‌చంద్, డిఎల్‌టిఓ డాక్టర్ వెంకట్రావు, బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-గుడివాడ : దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎంపి వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాములు అన్నారు. సోమవారం రాత్రి బేతవోలులోని శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ ఆనందేశ్వర స్వామి వారి దేవస్థాన ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్‌గా బుడుమ వీర్రాజు, ఇతర సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపి బాలశౌరి, ఎమ్మెల్యే రాములు మాట్లాడుతూ దేవాలయాల ధర్మకర్తల కమిటీ సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరు దేవస్థానాల వైభవాన్ని మరింత పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా వినాయక చవితి, రాబోవు దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవలన్నారు. అనంతరం ధర్మకర్తల కమిటీ చైర్మన్ బుడమ వీర్రాజు, సభ్యులు కంచనపల్లి నాగేశ్వరరావు, కష్ణవేణీ, ముక్కపాటి సూర్యం, బెజవాడ ధనలక్ష్మి, వంగపండు అప్పారావు, గూడపాటి సుధారాణి, శ్రీనివాసరావు, వరలక్ష్మిలను కూటమి నాయకులు ఘనంగా సత్కరించారు.

పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ : ఓపెన్ హార్ట్ సోషల్ ఆర్గనైజేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయవాడ గవర్నర్‌పేట, హనుమాన్‌పేట పరిసర ప్రాంతాల్లో సుమారు 250 మంది నిరుపేదలకు ఆహార పొట్లాలు, మంచినీటి ప్యాకెట్లను ట్రస్ట్ ప్రతినిధులు మంగళవారం పంపిణీచేశారు. ట్రస్ట్ ఫౌండర్ రాసంశెట్టి నందకిశోర్, ప్రెసిడెంట్ తనూజారాణి, వాలంటీర్ ఆర్గనైజర్ శ్రీ చైతన్య నాగ బద్రీనాథ్, ట్రస్ట్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఎల్ఐసి విజయవాడ సిటీ బ్రాంచ్-1 మేనేజర్ ఎం.సుధాకర్ సహకారాన్ని అందించారు.

ప్రమాదాలను ధైర్యంగా ఎదుర్కోవాలి : సిఐ

ప్రజాశక్తి - గుడివాడ : ప్రతి విద్యార్థి ఆత్మ రక్షణలో భాగంగా సెల్ఫ్ డిఫెన్స్‌ను నేర్చుకోవాలని టూటౌన్ సిఐ హనిష్‌బాబు అన్నారు. మంగళవారం స్థానిక ఏజికె మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ హనిష్‌బాబు మాట్లాడుతూ కష్ణాజిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు ఆదేశాల మేరకు గుడివాడ డిఎస్పి ధీరజ్ ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫెన్స్ నిపుణులచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రమాదకర పరిస్థితులు ఎదురైనప్పుడు ధైర్యంగా ఎదుర్కొనే విధానాలను ప్రత్యేకంగా బాలికలకు స్వీయ రక్షణ అవసరం ఎంత ముఖ్యమో వివరించారు. సమాజంలో జరుగుతున్న వివిధ రకాల నేరాల నుండి రక్షించుకోవడం కోసం విద్యార్థులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

బుడమేరు ముంపు నివారణ శాశ్వత చర్యలకు

రూ.10 వేల కోట్లు విడుదల చేయాలి

- ముంపు బాధితుల ఐక్యవేదిక రౌండ్ టేబుల్ డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ

నగర ప్రజలను బుడమేర వరద ముంపు బారి నుంచి శాశ్వతంగా కాపాడుకునేందుకు ప్రజలు రాజకీయాలకు అతీతంగా ఉమ్మడి ఉద్యమించాలని కోరుతూ ముంపు బాధితుల ఐక్య వేదిక రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానించింది. బుడమేరు ముంపు నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని, ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 10 వేల కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేసింది. అజిత్‌సింగ్‌నగర్ షాదీఖానా ఫంక్షన్ హాలులో బుడమేరు ముంపు బాధితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈసమావేశానికి టాక్స్‌పేయర్స్ అసోసియేషన్ నగర కార్యదర్శి ఎంవి.ఆంజనేయులు అధ్యక్షత వహించారు. పలు ప్రజా, పౌరసంక్షేమ సంఘాల నేతలు, వివిధ కాలనీల వాసులు, అపార్టుమెంట్స్ అసోసియేషన్లు, ప్రింటింగ్ ప్రెస్‌ల అసోసియేషన్లు, చిన్న పరిశ్రమల అసోసియేషన్లు, చేతివృత్తులు, షాపుల యజమానులు ఈ సమావేశంలో పాల్గొని తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు.

బుడమేరు ఉద్యమాల్లో ప్రజలు పార్టీలకతీతంగా భాగస్వాములు కావాలి
పట్టణ పౌర సంక్షేమ సంఘాల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ సిహెచ్.బాబూరావు

బుడమేరు ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి జరిగే ఉద్యమాల్లో ప్రజలు పార్టీలకతీతంగా భాగస్వాములు కావాలని పట్టణ పౌరసమాఖ్య రాష్ట్ర కన్వీనర్ సిహెచ్.బాబూరావు పిలుపునిచ్చారు. ప్రభుత్వ చర్యలు కేవలం పేపరు ప్రకటనలకే పరిమితం అయ్యాయని విమర్శించారు. శాశ్వత చర్యలకు నిధుల విడుదలలో విఫలమైందన్నారు. బుడమేరు వరద నివారణకు శాశ్వత చర్యలు తీసుకుంటే ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు బుడమేరులో నీరు పెరిగితే ముందు జాగ్రత్త పేరుతో అధికారులు బోట్లు దించారని, దీంతో ప్రజలు మళ్లీ వరద వస్తుందేమోనని భయాందోళనకు గురై మూటాముల్లు సర్దుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వరద ముంపు ఉండదని ప్రజలకు నమ్మకం కలిగించడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఏడాది క్రితం వచ్చిన బుడమేరు వరదల్లో 50 మంది వరకు మరణించగా, వివిధ రూపాల్లో ప్రజలు వేల కోట్లు నష్టపోయారని, ఆరున్నర లక్షల మంది ప్రజలు పలు రూపాల్లో ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. ఇది ఒక పీడకలగా మిగిలిపోయిందన్నారు.

కమిటీల సూచనలను ఆచరణలో పెట్టాలి
రైతు సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు వై.కేశవరావు

రైతు సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు వై.కేశవరావు మాట్లాడుతూ బుడమేరు వరద నివారణకు 1964లో ఎసి మిత్రా కమిటీ అనేక నిర్మాణాత్మక సూచనలు చేసిందన్నారు. అలాగే అంతకుముందు, ఆ తర్వాతా పలు కమిటీలు చేసిన సూచనలను ఆచరణలో పెట్టకుండా ఆయా ప్రభుత్వాలు బుట్టదాఖలు చేశాయని మండిపడ్డారు. కేవలం గండ్లకు మట్టి వేసి చేతులు దులుపుకున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా పలు కమిటీలు చేసిన సిఫారస్సులను పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే పాలకుల నిర్లక్ష్యం నగరానికి శాపంగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు.

న్యాయ పోరాటానికి సహకారం
న్యాయవాది అశోక్

న్యాయవాది అశోక్ మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలతోపాటు న్యాయపరమైె పోరాటానికి తన వంతుగా తోడ్పాటు అందిస్తానని చెప్పారు. రూ.13.50 లక్షల విలువైన తన కొత్తకారు వరదల్లో పూర్తిగా దెబ్బతినిపోయిందన్నారు. అనేక మంది వాహనాలు, ఆటోలు, ద్విచక్రవాహనాలు దెబ్బతిని కోట్లాది రూపాయలు నష్టపోయారని గత వదర ముంపు అనుభవాలను గుర్తుచేసుకుంటూ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

కౌన్సిల్ చర్చకు కృషి
సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు

విజయవాడ నగర పాలక సంస్థలో సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ వచ్చే నెలలో జరిగే విఎంసి కౌన్సిల్ సమావేశంలో బుడమేరు వరద నివారణ శాశ్వత చర్యలకు ప్రతిపాదన పెడతానని, దానిపై చర్చ జరిగేలా కృషి చేస్తానని చెప్పారు. బుడమేరు ఆధునీకరణ పనులపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. వరద ముంపుతో దెబ్బతిన్న వాటికి పలు రకాల పనులు చేపట్టేందుకు విడుదలైన రూ.30 కోట్లను విఎంసి మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేసిందన్నారు.

ప్రతి వ్యాపారికీ రూ.10 లక్షల వరకు నష్టం
షామియానా సప్లయర్స్ అసోసియేషన్ నాయకులు ప్రసాద్

షామియానా సప్లయర్స్ అసోసియేషన్ నాయకులు ఎంఎ ప్రసాద్ మాట్లాడుతూ వరదలకు ప్రస్తుతం సమావేశం జరుగుతున్న షాదీఖానా హాలు దెబ్బతిని సదరు కాంట్రాక్టర్‌కు రూ.30 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు నష్టం వాటిల్లిందన్నారు. ఇదే రీతిలో ఈ ప్రాంతంలోని ప్రతి వ్యాపారీ రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకుపైగా నష్టపోయాడని గుర్తు చేశారు. ప్రతి కుటుంబానికి రూ.3 లక్షల నుండి రూ.4 లక్షల వరకు నష్టం వాటిల్లిందన్నారు. బాధితులకు ప్రభుత్వం ఇచ్చిన రూ.20 వేలు నష్టపరిహారం ఇల్లు శుభ్రం చేసుకోవడానికి కూడా సరిపోలేదన్నారు.

ఉద్యమాలకు మద్దతు
పి అండ్ టి కాలనీ అసోసియేషన్ నాయకులు చిట్టిబాబు

పి అండ్ టి కాలనీ అసోసియేషన్ నాయకులు చిట్టిబాబు మాట్లాడుతూ ఐక్యవేదిక ఉద్యమాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. వరదల్లో షామియా షాపుల యజమానులు పెద్దఎత్తున నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

నూతన కమిటీ ఏర్పాటు

ఈ సందర్భంగా బుడమేరు ముంపు బాధితుల ఐక్యవేదిక నూతన కమిటీ ఏర్పడింది. కమిటీ గౌరవాధ్యక్షులుగా ఎస్‌కె.మస్తాన్, కన్వీనర్లగా జె.మంగపతి, అజయ్, ఎంఎన్.పాత్రుడు, ఎం.వి.ఆంజనేయులు, ఎం.చిరంజీవి, సీతారామయ్య (చిన్న), కొంగర అప్పారావు, కో కన్వీనర్లగా కర్రోతి అరుణ్‌కుమార్, నాగోతి నాగమల్లేష్, కోరాడ రవిలను ఎన్నుకున్నారు.

ఐక్య ఉద్యమాలపై విస్తృత ప్రచారం
షాపు అసోసియేషన్ నాయకులు జె.మంగపతి

షాపు అసోసియేషన్ నాయ కులు జె మంగపతి మాట్లాడుతూ ఐక్య ఉద్యమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనేలా విస్తృత ప్రచారం చేయాలని కోరారు. తాము పూర్తి స్థాయిలో సహకరిస్తామన్నారు.

విఎంసి కౌన్సిల్ ద్వారా ప్రభుత్వంపై వత్తిడి తేవాలి
ఎల్‌ఐసి రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు పాత్రుడు

ఎల్‌ఐసి రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు ఎంఎన్ పాత్రుడు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా బుడమేరు ముంపు సమస్య మాత్రం ఈ ప్రాంత ప్రజలను వెన్నాడుతూనే ఉందన్నారు. ముంపు నివారణ చర్యలకు విఎంసి కౌన్సిల్ ద్వారా ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని సూచించారు.

ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు భరోసా ఇవ్వాలి
ఐద్వా సెంట్రల్ సిటీ కార్యదర్శి జి.ఝాన్సీ

ఐద్వా సెంట్రల్ సిటీ కార్యదర్శి జి.ఝాన్సీ మాట్లాడుతూ గత వరదలకు ఇళ్లల్లో చేరిన నీరు బయటకు పోవడానికి 18 రోజులు పట్టిందని గుర్తు చేశారు. ప్రజల ప్రాణాలను, ఆస్తులను కాపాడటానికి కూటమి ప్రభుత్వం నేటికీ వరద నివారణా పనులు ప్రారంభించకపోవడం శోచనీయమన్నారు.

స్థానికులు చిరంజీవి మాట్లాడుతూ వదర ముంపు శాశత నివారణా చర్యలకు కలిసికట్టుగా పోరాడదామన్నారు. కోరాడ రవి మాట్లాడుతూ బుడమేరు వరదల సమయంలో వివిధ రూపాల్లో సిపిఎం, ఇతర ప్రజాసంఘాలు చేసిన సేవ మరువలేనిదని గుర్తుచేశారు. పాస్టర్ జొనాథన్ మాట్లాడుతూ బుడమేరు సమస్యపై రాజకీయాలకతీతంగా ఉద్యమించాలన్నారు. మాకినేని బసవపున్నయ్య స్టేడియం వాకర్స్ అసోసియేషన్ నాయకులు ప్రసాద్ మాట్లాడుతూ ఆనాడు వరదల్లో పేదలకు సిపిఎం, ఇతర సంఘాలు అండగా నిలిచాయన్నారు. ముంపు నివారణా చర్యల అంశాలు, వరద నష్టం ఇతర రాజకీయపార్టీలకు పట్టదని, సిపిఎం మాత్రమే ప్రజల పక్షాన పోరాడుతోందని అన్నారు. ఫర్నీచర్స్ తయారీ ఖార్ఖానా యజమాని బి.రాంబాబు మాట్లాడుతూ వరదల్లో తనకు రూ.8 లక్షలు నష్టం వాటిల్లిందన్నారు. తనలాగే 32 మంది ఫర్నీచర్ ఖార్ఖానాల యజమానులు దెబ్బతిని లక్షలాది రూపాయలు నష్టపోయారన్నారు. 59వ డివిజన్ నివాసి ఎస్‌కె సలీం, పౌర సంక్షేమ సంఘం నాయకులు అజయ్‌కుమార్, పి.కృష్ణమూర్తి, సిహెచ్.శ్రీను, ఐద్వా నాయకులు మల్లీశ్వరి, హోటల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు ఎంవి.రమణ, ఆర్‌అండ్‌బి కాలనీ నాయకులు శివశంకర్ మాట్లాడారు. ముందుగా సిఐటియు సెంట్రల్ సిటీ కమిటీ అధ్యక్షులు కె.దుర్గారావు వక్తలను వేదికపైకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పౌరసంక్షేమ సంఘం నగర నాయకులు భూపతి రమణారావు పాల్గొన్నారు.

దుర్గారావు

ఆంజనేయులు

చిరంజీవి

రవి

జొనాధన్

ప్రసాద్

సలీమ్

అజయ్

మల్లేశ్వరి

రమణ

శివశంకర్

కృష్ణమూర్తి

శ్రీను

రాంబాబు

ఆరోగ్యకరమైన జీర్ణ వ్యవస్థ కోసం బాదం తీసుకోవాలి

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ

: ప్రతిరోజూ బాదం తినడం ఆరోగ్యకరమైన జీర్ణ వ్యవస్థకు దోహదం చేస్తుందని ప్రముఖ న్యూట్రిషన్ కన్సల్టెంట్ డాక్టర్ లీలా కృష్ణ స్వామి తెలిపారు. నగరంలోని ఓ హెూటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. బాదం పప్పులు సంభావ్య ప్రీబయోటిక్స్‌గా పనిచేస్తాయన్నారు. బాదం తినడం బ్యూటిరేట్ ఉత్పత్తిని పెంచుతుంది అని,. ఇది గట్, గుండె ఆరోగ్యానికి ప్రయోజనం చేకూర్చే ఒక షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్ అని తెలిపారు. గట్, గుండెను కలిపే ఒక మార్గమైన గట్ హార్ట్ యాక్సిస్‌లో బాదం ముఖ్య పాత్ర పోషించవచ్చు. అని అన్నారు. “తణధాన్యాలు, గట్ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, వ్యాధిని నివారించడానికి, ఆరోగ్య కాలాన్ని పొడిగించడానికి కూరగాయలు, పండ్లు, నట్స్ వంటి సరైన ఆహారాలు తినడం చాలా ముఖ్యమని అన్నారు. బ్యాక్టీరియా స్థాయిలను పెంచడం ద్వారా గట్ మైక్రోబయోమ్‌ను మెరుగుపరచడానికి బాదం ఒక ప్రీబయోటిక్‌గా పనిచేయగలదని తాజా అధ్యయనం చూపించడం సంతోషంగా ఉంది” అని పేర్కొన్నారు.

మహిళల సంక్షేమానికి కృషి: తంగిరాల సౌమ్య

ప్రజాశక్తి- నందిగామ

మహిళల సక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ పట్టణం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో మంగళవారం స్త్రీ శక్తి కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి అంగన్‌వాడీ, డ్వాక్రా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆచంట సునీత, నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రమణ్యం బోస్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరయ్యారు. మొదటగా స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సౌమ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్వాక్రా వ్యవస్థ ద్వారా కోటి మంది మహిళలకు శక్తివంతమైన వేదికను అందించిందీ, సూపర్ సిక్స్ పథకాల ద్వారా సంక్షేమం, అభివద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకువెళ్తున్నారని తెలిపారు. అనంతరం మహిళలతో కలిసి ఫొటో సెషన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కష్ణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

బీరు బాటిళ్లతో పరస్పరం దాడులు

వీరులపాడు : మద్యం మత్తులో బీరు బాటిల్‌తో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న సంఘటన వీరులపాడు మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నరసింహారావు పాలెం గ్రామానికి చెందిన కాసర్ల రమేష్, జుజ్జూరు గ్రామానికి చెందిన బొడ్డుగోళ్ల తంబి మద్యం మత్తులో వీరులపాడు మండలం జుజ్జూరు సమీపంలోని తోట మూల వద్ద ఘర్షణపడ్డారు. బీరు బాటిళ్లతో ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో ఇద్దరూ తీవ్రగా గాయపడ్డారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని నందిగామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ సంఘటనపై వీరులపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఏకత్వ పాఠశాలలో వినాయక చవితి సంబరాలు

ప్రజాశక్తి- నందిగామ

నందిగామ నియోజకవర్గం పొన్నవరం గ్రామంలో ఏకత్వా పాఠశాలలో చిన్నారులు మంగళవారం వినాయక చవితిని కనులవిందుగా జరుపుకున్నారు. పాఠశాల ఫౌండర్స్, డైరెక్టర్స్ అమరనేని మనోజ్, సింధూర దంపతులు చిన్నారులతో కలిసి ఘననాధుని విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు ఐశ్వర్య సాంబశివన్, కో ఆర్డినేటర్ నాగ భవాని, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.